ప్రజాశక్తి

సోమవారం 1 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఖాళీలపై కసరత్తు

- పల్నాడులోనే అత్యధికంగా ఖాళీలు
- పోస్టింగ్‌లపై డిఎస్సీ అభ్యర్థుల్లో ఉత్కంఠ

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అవ్వాల్సిన మాచర్ల మండలంలోని ఓ పాఠశాల

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డిఎస్సీలో ధ్రువపత్రాల పరిశీలన ముగిసింది. ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్‌లో నియామక పత్రాలివ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి ఖాళీలపై పడింది. 2025 ఆగస్టు వరకూ ఉన్న ఉపాధ్యాయుల రిటైర్మెంట్లను దృష్టిలో పెట్టుకుని పోస్టులు గుర్తించి, అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. దీంతో ఖాళీలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థులు తమ వచ్చిన ర్యాంక్‌తో ఎక్కడ పోస్టింగ్ వస్తుంది, ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయని ఆరా తీస్తున్నారు. కొందరు మెరిట్ సాధించినా దూర ప్రాంతాల్లో పోస్టింగ్ వస్తుందనే ఆందోళనలో ఉన్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్‌తోపాటు, జోనల్ స్థాయి పోస్టులైన గురుకులాలతో కలిపి తదితర మేనేజ్‌మెంట్లలో 1650 పోస్టులను ప్రకటించింది. ఇందులో జిల్లా స్థాయి పోస్టులు 1143 ఉన్నాయి. కాగా పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాల్లో పెద్ద ఎత్తున ఖాళీలున్నాయి. ఈ సంఖ్య సుమారు 250కు ఉంది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా డిఎస్సీ ఖాళీలను కూడా చూపటంతో దూరప్రాంత మండలాలను ఉపాధ్యాయులు కోరుకోలేదు. దీంతో పల్నాడులో అనేక ప్రాంతాల్లో ఖాళీలు పెద్ద సంఖ్యలో ఏర్పడ్డాయి. పల్నాడు నుండి ఇతర ప్రాంతాలకు బదిలీ కోరుకున్న వారి స్థానంలో రిలీవర్లు లేకపోవటంతో బదిలీ ఉపాధ్యాయుల్ని అక్కడే ఉంచారు. ఖాళీలు భర్తీక విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు దాటినా ఉపాధ్యాయుల్లేక బోధన కుంటుపడుతోంది.

ఇప్పుడు డిఎస్సీ అభ్యర్థులతో ఆయా ఖాళీలు భర్తీ చేయాలని భావిస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి పట్టణాలు, వాటికి దగ్గరగా ఉండే హెచ్‌ఆర్‌ఎ కేటగిరీ 1, 2లలోని పోస్టులను కాకుండా, 3, 4 కేటగిరీల్లోని ఖాళీల భర్తీకి ప్రాధాన్యమివ్వాలని ఆదేశాలు అందినట్లు సమాచారం. స్కూల్ అసిస్టెంట్ సోషల్‌కు సంబంధించి బొల్లాపల్లి, వెల్దుర్తి, నూజెండ్ల, గురజాల, మాచర్ల, కారంపూడి, వినుకొండ, క్రోసూరు, అచ్చంపేట, రాజుపాలెం, బెల్లంకొండ మండలాల్లోనే భర్తీ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఇదే పరిస్థితి ఇతర సబ్జెక్టులకూ ఉండే అవకాశం ఉంది. దీంతో మెరిట్ సాధించిన అభ్యర్థులు సైతం ఆందోళన చెందుతున్నారు. తాము ఎక్కడ పోస్టింగ్

▶ 2లో

కబ్జా కోరల్లో చదువుల నెలవు

- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు కాజేసేయత్నం
- 5.10 ఎకరాల స్థలం రికార్డులు తారుమారు
- అక్రమార్కులకు అధికారులు, ప్రజాప్రతినిధుల అండ
- కలెక్టర్ ప్రత్యేక నిధులతో ప్రహరీ నిర్మాణానికి సహకారం
- ఏళ్ల తరబడి విద్యార్థుల పోరాటం

కొన్ని దశాబ్దాలుగా ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన చదువుల నెలవుకు రక్షణ కరువైంది. కబ్జాకోరల్లో చిక్కి బయటపడలేక విలవిల్లాడుతోంది. రూ.కోట్ల విలువ చేసే కాలేజీ స్థలాన్ని రియల్టర్ల అవతారమెత్తిన కబ్జాకోరులు కాజేస్తుంటే ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

ప్రజాశక్తి - వినుకొండ

శ్రీ గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం 1981లోస్థానిక వినుకొండ పట్టనంలోని నూజెండ్ల రోడ్డులో సర్వే నంబర్ 829/2ఎ లో 21.15 ఎకరాలను కేటాయించింది. గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కడప తదితర జిల్లాల నుంచి డిగ్రీ చదువుకునే విద్యార్థులు వినుకొండకు వచ్చేవారు. కాలేజీ అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళిక దష్ట్యా కాలేజీ భూమి చాలదని భావించిన ఉన్నతాధికారులు కాలేజీ చుట్టూ ఉన్న సర్వేనెంబర్ 829/1లో 10.90 ఎకరాలు, 829/5లో 0.85 సెంట్లు,949/1, 949/2లో 5.10 ఎకరాలను కాలేజీ అవసరాలు నిమిత్తం సేకరించి మొత్తం 38 ఎకరాలను కాలేజీకి కేటాయించారు. ఆయా భూముల్లో సాగు చేసుకుంటున్న వారికి ప్రత్యామ్నాయంగా మరోచోట భూమిని చూపారు. అయితే కాలేజీ చుట్టూ భూముల ధరలు పెరగడంతో తిరిగి తమ భూమిని తమకివ్వాలని ఒకరు ఆక్రమణకు పూనుకున్నారు. 1982లో

▶ 2లో

శంకర్ విలాస్ ఆండర్ బ్రిడ్జికి జిఎంసి అంగీకారం

కౌన్సిల్ సమావేశంలో ఆమోదం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరం నడిబొడ్డున కీలకమైన శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మిస్తున్న నేపథ్యంలో అదే ప్రదేశంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి గుంటూరు నగరపాలక సంస్థ ఆమోదం తెలియజేసింది. ఈ మేరకు శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆర్‌యుబి ప్రతిపాదనకు సభ ఆమోదం తెలిపింది. సభ ఆమోదాన్ని తీర్మానం రూపంలో ప్రభుత్వానికి, రైల్వే శాఖకు పంపనుంది. రైల్వే శాఖ నుండి అనుమతి వస్తే ఆర్‌యుబి నిర్మాణానికి అడ్డంకులు తొలగినట్లే. దీంతో గత కొన్ని నెలలుగా ప్రజలు, పౌర సంఘాలు అండర్ బ్రిడ్జి కోసం పలు రూపాల్లో చేపట్టిన వినతులు, నిరసనలకు ఫలితం దక్కినట్లయ్యింది. గతంలో ఫ్లైఓవర్‌తోపాటు, అండర్‌బ్రిడ్జి కూడా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే తాజాగా అండర్ బ్రిడ్జి ప్రతిపాదనను పక్కన పెట్టారు. కేవలం ఫ్లైఓవర్ మాత్రమే నిర్మించాలని నిర్ణయించి, డిజైన్ రూపొందించారు. అయితే భవిష్యత్‌లో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అనువుగా ఉండే విధంగా కొత్త బ్రిడ్జి డిజైన్ రూపొందించారు.

శంకర్ విలాస్ బ్రిడ్జి (ఫైల్)

ప్రస్తుతం పెరిగిన ట్రాఫిక్ నేపథ్యంలో అండర్‌బ్రిడ్జి తప్పనిసరిగా నిర్మించాలని పౌర సంఘాలు ప్రధాన డిమాండ్‌గా కృషి చేస్తున్నాయి. ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దాదాపు రెండేళ్లు పడుతుందని అధికారులు అంచనా వేశారు. కానీ అండర్‌బ్రిడ్జికి అనుమతులు వస్తే మూడు, నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని నిపుణులు అంటున్నారు. అండర్ బ్రిడ్జి నిర్మిస్తే జిజిహెచ్, జిల్లా కోర్టు, అరండల్‌పేట, బ్రాడీపేట 1 నుండి 8 లైన్ల వరకూ ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు సులభంగా ప్రయాణించటానికి అవకాశం ఉంటుంది. దీంతో భవిష్యత్‌లో కూడా ఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ భారం తగ్గుతుంది. ఇదే విషయాన్ని 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం కూడా గుర్తించి, అందుకు అనుగుణంగా

▶ 2లో

రూ.14 లక్షల డిఎపి సీజ్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని వంగిపురంలోని ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, స్థానిక వ్యవసాయాధికారులు ఆదివారం తనిఖీలు చేశారు. ఈ-పాస్ మిషన్లో నిల్వలతో భౌతిక నిల్వలను సరిపోలచడంతో వ్యత్యాసం వచ్చిన ఎరువుల విక్రయాలను నిలిపేస్తూ ఆదేశాలిచ్చారు. స్థానిక సుబ్బలక్ష్మి ఫెస్టిసైడ్‌లో 200 బస్తాల డిఎపి, 180 బస్తాల 20:20 ఎరువుల విక్రయాలను నిలిపేశారు. వీటి విలువ రూ.4.80 లక్షలుగా పేర్కొన్నారు. శ్రీనివాస ఏజెన్సీస్ దుకాణంలో రూ.9.24 లక్షల విలువ చేసే 700 బస్తాల డిఎపి, మొత్తంగా 14 లక్షల ఎరువులను విక్రయించకుండా ఆదేశాలిచ్చారు. తనిఖీల్లో జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెర్ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రశేఖర్ వ్యవసాయ అధికారి సి.హెచ్. ఆదినారాయణ, మండల వ్యవసాయాధికారి షేక్ సుగుణ బేగం పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ఉధృతంగానే జలాశయాలు

టెయిల్‌పాండ్ ప్రాజెక్టు నుండి పులిచింతలకు విడుదలవుతున్న నీరు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎగువ నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆదివారం సాగర్‌లో 26 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 5 అడుగుల వరకు, 4 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 2,89,388 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 3,05063 క్యూసెక్కులు వచ్చి చేరడంతో ఈ మొత్తం నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వకు 9019 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 32642 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1200 క్యూసెక్కులు, వరద కాల్వకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 586.70 అడుగుల వద్ద ఉంది. 303.9495 టీఎంసీలకు సమాన.

పులిచింతలకు 2,32,037 క్యూసెక్కులు

ప్రజాశక్తి - రెంటచింతల

సత్రశాలలోనే కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు 20 గేట్లకుగాను 9 గేట్లను 3 మీటర్ల వరకు, 8 గేట్లను 2.5 మీటర్ల వరకు ఎత్తి పులిచింతలకు 2,32,037 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఇ వెంకటరమణ తెలిపారు. ఎగువన ఉన్న నాగార్జునసాగర్ నుంచి 2,35,057 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లో 74.60 మీటర్ల వరకు నీరుండగా ఇది 6.625 టీఎంసీలకు సమానమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామన్నారు.

ఖాళీలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

కావాలో ఎంపిక చేసుకునే అవకాశం లేకుండా పోయిందని భావిస్తున్నారు. అన్ని ఖాళీలూ ఓపెన్ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

కాగా మున్సిపాల్టీల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్న హైస్కూల్స్‌లో ఉపాధ్యాయుల కొరత ఉంది. ఉదాహరణకు మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు హైస్కూల్స్‌లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉండటంతో ఇటీవల జెడ్పీ మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమించి బోధిస్తున్నారు. వీవర్స్ కాలనీ హైస్కూల్లో దాదాపు 1200 మంది విద్యార్థులు, 37 పోస్టులు ఉన్నాయి. కానీ ఏడుగురు ఉపాధ్యాయులే ఉన్నారు. దీంతో కొందర్ని డిప్యుటేషన్‌పై నియమించారు. శ్రామికనగర్ హైస్కూల్లోనూ ఇదే పరిస్థితి. వివిధ మున్సిపాల్టీల్లో కూడా ఎస్‌జిటి ఉపాధ్యాయులు సరిపడా ఉన్నా, స్కూల్ అసిస్టెంట్ల కొరత ఉంది. ఆయా ఖాళీల భర్తీకిపైనా దృష్టి పెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆండర్ బ్రిడ్జికి జిఎంసి అంగీకారం

(మొదటి పేజీ తరువాయి)

డిజైన్ రూపొందించారు. కానీ అది ఆచరణ రూపం దాల్చలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. అయితే డిజైన్‌లో అనేక మార్పులు చేశారు. అండర్ బ్రిడ్జి ప్రతిపాదననూ పక్కన పెట్టారు. దీంతో పాత డిజైన్ కోసం కొన్ని నెలలుగా పౌర సంఘాలు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జిఎంసి కౌన్సిల్ సమావేశంలో అండర్ బ్రిడ్జికి ఆమోదం తెలపటం సుభపరిణామమని, పౌర సంఘాలు భావిస్తున్నాయి. ప్రతిపాదనలకే పరిమితం కాకుండా ఆచరణ రూపం దాల్చే వరకూ ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నారు.

రూ.లక్షల్లో వినాయకుని లడ్డూల వేలం

ప్రజాశక్తి - తాడేపల్లి

అమరావతి వన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన లడ్డువేలంపాటలో రూ.ఆరు లక్షల 81 వేల 3 ధర పలికింది. మంగళగిరి ప్రాంతంలో ఇదే రికార్డు స్థాయి వేలమని తెలిసింది. కొండూరి కిరణ్, శ్రీలతరెడ్డి దంపతులు ఈ పాట దక్కించుకునారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ మధుసూదన్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ రాజేష్, సెక్రటరీ రాకేష్, జాయింట్ సెక్రటరీ రత్నసాగర్, ట్రెజరర్ బ్రమ్మారావు, సభ్యులు రఘురాం, షబ్బీర్, కళ్యాణ్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శలపాడులో చౌదరి యువత ఏర్పాటు చేసిన 25 కిలోల లడ్డు వేలం రూ.2.2 లక్షల రికార్డు ధర పలికింది. తాళ్లూరి శ్రీనివాసరావు, అనురాధ దంపతుల కుమారులు తాళ్లూరి అనంతకృష్ణ, పార్థసారథి లడ్డూను దక్కించుకున్నారు. ఇంత భారీ ధరకు లడ్డు వేలం పలకడం గ్రామంలో ఇది తొలిసారని స్థానికులు చెబుతున్నారు.

50 శాతం రాయితీతో అదనపు లోడుకు అవకాశం : విద్యుత్ ఎఇ

ప్రజాశక్తి - కారంపూడి

విద్యుత్ గృహ వినియోగదారులు తక్కువ లోడుతో విద్యుత్ కనెక్షన్లు తీసుకొని అధికంగా వినియోగించడం వల్ల తరచుగా మీటర్లు ట్రిప్ అవుతున్నాయి. ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం లోడును పెంచుకునే అవకాశాన్ని కల్పించింది. 50 శాతం రాయితీతో వినియోగదారులు తక్కువ ఖర్చుతోనే లోడును పెంచుకోవచ్చని అధికారులు ప్రకటించారు. వినియోగదారులు డిసెంబర్ 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గరిష్టంగా 5 కిలోవాట్ల వరకు లోడును పెంచుకునే అవకాశం ఉంది. ఇప్పటికే చాలామంది ఈ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని అధికారులు తెలిపారు. లోడుపెంపు కోసం తీసుకునే అదనపు రుసుంపై 50శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఒక కిలోవాట్‌కు రూ.2250 వుండగా రూ.1250 చెల్లిస్తే సరిపోతుందని విద్యుత్ ఏఈ వీరాంజనేయులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో 'విజయ'నగరం

- ద్వితీయ స్థానంలో గుంటూరు జిల్లా
- తర్వాతి స్థానాల్లో కడప, కృష్ణా జిల్లాల జట్లు
- ముగిసిన రాష్ట్రస్థాయి మహిళల సాఫ్ట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మండలంలోని దూళిపాళ్ల లయోలా ఇంజినీరింగ్ కాలేజీలో రెండ్రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి మహిళా సాఫ్ట్‌బాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాజట్టు విజేతగా నిలవగా రెండు మూడు, నాలుగు స్థానాల్లో గుంటూరు, కడప, కృష్ణా జిల్లాల జట్లు నిలిచాయి. ఆదివారం జరిగిన మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో కడప - గుంటూరు జట్లు తలపబడగా 0-5 పాయింట్లతో గుంటూరు గెలుపొందింది. రెండో సెమీఫైనల్‌లో విజయనగరం-కృష్ణా జిల్లా జట్లు తలపడగా 11-2 పాయింట్లతో విజయనగరం జట్టు తెలుపొందింది. అనంతరం జరిగిన ప్రీఫైనల్స్‌లో తొలుత విజయనగరంతో ఆడిన గుంటూరు జట్టు 3-2 పాయింట్లతో విజయం సాధించగా కృష్ణా జిల్లా జట్టుతో ఆడిన కడప జట్టు 4-2 పాయింట్లతో గెలుపొందింది. విజయనగరం, కడప జిల్లా జట్ల మధ్య పోటీలో విజయనగరం జట్టు 8-2 పాయింట్లతో అలవోకగా జయకేతనం ఎగురవేసింది. గ్రాండ్ ఫైనల్‌లో గుంటూరు-విజయనగరం జట్ల మధ్య పోటీ ఉత్కంఠగా సాగింది. తుదకు 4-5 పాయింట్లతో విజయనగరం విజేతగా నిలిచింది. పోటీలను ఉమ్మడి గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇ.వంశీకృష్ణారెడ్డి, సామంత్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, ట్రెజరర్ జనార్ధన్ యాదవ్, రాష్ట్ర కన్వీనర్ ఎంవి రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.నరసింహారెడ్డి, విశ్రాంతి పిఇటి డి.కోటేశ్వరరావు, ఎపి ఎగ్జిక్యూటివ్ నెంబర్ తిరుపతి, పిఇటిలు సుబ్బారావు, సైదయ్య పర్యవేక్షించారు.

ట్రోఫీలతో విన్నర్, రన్నరప్ సాధించిన విజయనగరం, గుంటూరు జిల్లాల జట్లు

కబ్జా కోరల్లో చదువుల నెలవు

(మొదటి పేజీ తరువాయి)

పెదనందిపాడుకు చెందిన నర్రా సుబ్బరామయ్య సర్వేనెంబర్ 949/1లో ఎకరంన్నర కాలేజీ భూమిని విక్రయించారు. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు 2010లో ఉపక్రమించగా విద్యార్థులు, యాజమాన్యం అడ్డుకున్నారు. అయితే తమ భూమి కాలేజీ అధీనంలో 5.10 ఎకరాలుందని, తమకు ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూమి వద్దని, కాలేజీ భూమే కావాలని సుబ్బరామయ్య కుటుంబీకులు వాగ్వాదానికి దిగారు. అయితే కాలేజీ భూముల్లోకి వస్తే ఊరుకునేది లేదంటూ అధికారులు 2012లో 38 ఎకరాల కాలేజీ భూములను నిషేధిత భూముల జాబితాలో చేర్చారు.

అయితే వివాదానికి దిగిన వారు వైసిపికి చెందినవారు కావడంతో 2022లో నాటి ప్రజా ప్రతినిధుల ద్వారా ఒత్తిళ్లు చేయించి రికార్డులు తారుమారు చేయించారనే విమర్శలు ఉన్నాయి. పైగా అక్రమంగా గోడనూ నిర్మించారు. ఈ నిర్మాణానికి అప్పటి ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ అత్యవసర నిధులైన రూ.కోటి డిస్టిక్ మినరల్ ఫండ్‌ను కేటాయించారు. ఈ చర్యలను విద్యార్థులు, విద్యారంగ పరిరక్షకులు తీవ్రంగా ఖండించారు. కాలేజీ భూమి పరిరక్షణకు పోరాటమూ చేపట్టి బహుముఖ రూపాల్లో ఆందోళనలు చేశారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జీవీ ఆంజనేయులుతోపాటు కూటమి పార్టీలూ ధర్నాలు చేశాయి. కాలేజీ భూముల కోసం విద్యార్థి సంఘం నాయకులు మహంకాళి సుబ్బారావు, రెడ్డిబోయిన సాగర్‌బాబు హైకోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే ఇచ్చింది. అప్పటి పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కాలేజీని సందర్శించి 38 ఎకరాలు కాలేజీదేనని తేల్చగా ఇదే విషయాన్ని కోర్టుకు ఉన్నత విద్యాశాఖాధికారి సైతం నివేదించారు. దీని ప్రకారం సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని రెండేళ్ల తర్వాత గతేడాది సెప్టెంబర్ 25న కోర్టు ఆదేశించింది.

అయితే అనూహ్యంగా అక్రమాలు తలెత్తాయి. నిషేధిత జాబితా 22(ఎ)లో ఉన్న 949/1,949/2 సర్వే నంబర్లలోని భూములను ఆ జాబితా నుండి తొలగించి షేక్. మీరావాలి, నర్రా బాలవెంకట రామకృష్ణ, షేక్ మౌలాలి పేర్లతో అధికారులు నమోదు చేశారు. దీనిపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళన తెలపడంతోపాటు తహశీల్దార్‌కు విన్నవించినా, కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, అన్ని రాజకీయ పార్టీలకు వినతులు ఇస్తున్నా నేటికీ ఫలితం దక్కలేదు. అక్రమార్కులు ముడుపులు మేపడం వల్లే కాలేజీ భూమి కబ్జా చెరనుండి బయట పడడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

35 వేల మందితో స్త్రీశక్తి మహాసభ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : 35 వేల మందితో స్త్రీ శక్తి మహాసభను పట్టణంలో సోమవారం నిర్వహిస్తామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకర్లతో ఆదివారం మాట్లాడిన ఆయన తమకు సెప్టెంబర్ ఒకటో తేదీ ఎంతో ముఖ్యమైనదని, సిఎంగా చంద్రబాబు తొలిసారి 1995 సెప్టెంబర్ ఒకటో తేదీన ప్రమాణ స్వీకారం చేశారని చెప్పారు. అదే నెలలో తాను రాజకీయాల్లోకి వచ్చానని, ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసింది కూడా సెప్టెంబర్ నెలలోనేనని తెలిపారు. స్త్రీశక్తి సభకు ముఖ్య అతిథులుగా హోం మంత్రి వంగలపూడి అనిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయులు, బైరెడ్డి శబరి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, నన్నపనేని రాజకుమారి హాజరవుతారని తెలిపారు. గురజాల నియోజకవర్గంలో 1994 ఎన్నికల్లో 29వేల మెజార్టీతో మొదటిసారి గెలిచానని వరుసగా ఏడుసార్లు ఒకే పార్టీ నుండి ఒకే నియోజకవర్గంలో పోటీ చేయడం నాకు దక్కిన అరుదైన గౌరవం అని, పల్నాడు జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ ఇటువంటి చరిత్ర లేదని చెప్పారు. తాము ఫ్యాక్షన్‌ను రూపుమాపితే వైసిపి మళ్లీ తెచ్చిందని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలలో రూ.300 కోట్ల నిధులు, రూ.600 కోట్ల ప్రొఫైల్ నిధులతో మంచినీళ్లు, సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటుకు నిధులు సమకూర్చున్నామని తెలిపారు. పిడుగురాళ్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనుమతులు వస్తాయన్నారు.

ఎడ్ల పోటీలకు ప్రభుత్వం నిధులివ్వాలి : ఎమ్మెల్యే పుల్లారావు

కొనసాగుతున్న బల ప్రదర్శన పోటీలు - కేసనపల్లి ఎడ్ల జతకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఒంగోలు జాతి బల ప్రదర్శనకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. నందమూరి తారక రామారావు మెమోరియల్ కమిటీ అధ్యక్షతన నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ఆయన ఆదివారం సందర్శించారు. పోటీలను ప్రారంభించిన పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 50 ప్రాంతాల్లో ప్రదర్శనలు జరుగుతుంటాయని, సుమారు 10 జరిగే ఈ ప్రదర్శనలకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.5-10 లక్షలు కేటాయిస్తే పశుపోషకులకు చేయూతగా ఉంటుందని అన్నారు. రైతు కుటుంబం నుండి వచ్చిన తనకు రైతుల ఇబ్బందులు తెలుసని, ఈ సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. రైతులు స్వచ్ఛందంగా వచ్చే కార్యక్రమం ఏమైనా ఉంది అంటే ఒంగోలు జాతి బల ప్రదర్శన అని అన్నారు. పశువులను పోషించాలంటే కష్టతరంగా ఉన్నప్పటికీ పేఉరు, ప్రతిష్ట కోసం వారు ఆ కష్టాన్ని బరిస్తున్నారని చెప్పారు. ఒంగోలు జాతి ప్రదర్శన బ్రెజిల్ దేశంలో ఎక్కువగా ఉందని, మన ప్రాంతంలోనూ ఆ జాతి పశువులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు జి.వెంకటేశ్వరావు, కరిముల్లా, కె.పెంటరెడ్డి, శ్రీకాంత్, సుబ్బారావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆరు పళ్ల విభాగం విజేతగా కేసనపల్లి జత

ఆరుపళ్ల విభాగంలో జరిగిన పోటీల్లో పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసనపల్లికి చెందిన నెల్లూరి రామ కోటయ్యకు చెందిన ఎడ్ల జతలు 3717.6 అడుగుల దూరం లాగి మొదటి స్థానంలో నిలించింది. నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొత్తూరుకు చెందిన బి.ఆర్. కె రెడ్డి, గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరు బత్తుల శ్రీనివాసరావు కంబైన్డ్ ఎడ్ల జత 3600 అడుగుల దూరం లాగి రెండవ స్థానంలో నిలిచింది. బాపట్ల జిల్లా జె.పంగలూరుకు చెందిన గొట్టిపాటి రవికుమార్ యూత్, పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసనపల్లికి చెందిన కావ్య నంది ట్రేడింగ్ బుల్స్ సెంటర్ నెల్లూరు రామ కోటయ్య కంబైన్డ్ ఎడ్ల జత 3309.10 అడుగుల దూరంతో మూడవ స్థానం కైవసం చేసుకుంది. కృష్ణ జిల్లా పెనమలూరు మండలం యానమలకుదురుకు చెందిన అనంతనేని శ్రీ కావ్య, శ్రీమధు ఎడ్ల జత 3300 అడుగుల దూరం లాగి నాల్గవ స్థానం నిలిచింది. నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొత్తూరుకు చెందిన బి.ఆర్.కె రెడ్డి, కేథార్ శివానందరెడ్డికి చెందిన ఎడ్ల జత 3243.6 అడుగుల దూరం లాగి ఐదవ స్థానంలో నిలవగా బాపట్ల జిల్లా యద్దనపూడికి చెందిన ఎం.కె.ఎం బుల్స్ మేస్త్రి ఖాదర్ మస్తాన్ బుల్స్ ఎడ్ల జత 3058.2 అడుగుల దూరం లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. ఎన్.టి.ఆర్ జిల్లా చందర్లపాడు మండలం తుర్లపాడు దర్శి సాత్విక్, జస్వంత్ సింహాకు చెందిన 2712.10 జత అడుగుల దూరంతో ఏడో స్థానం, గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నవులూరుకు చెందిన బత్తుల శ్రీనివాసరావు ఎడ్ల జత 3556.4 అడుగుల దూరంతో ఎనిమిదో స్థానాన్ని దక్కించుకున్నాయి. మొదటి స్థానంలో నిలిచిన ఎడ్ల జత యజమానులకు పోటీల నిర్వహుకులు బహుమతులు ప్రదానం చేశారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

రాజధానిలో రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి గ్రామాల్లో రోడ్లపై వాహనాల రాకపోకలు పెరిగాయి. రాజధాని నిర్మాణ సామాగ్రితో వస్తున్న భారీ వాహనాలతో పాటు ఇసుక లారీలు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ప్రజలకు రోడ్డు దాటడం కష్టతరంగా మారింది. గుంటూరు, విజయవాడతో పాటు దూరప్రాంతాల నుంచి నిర్మాణ సామగ్రితో భారీ వాహనాలు రాజధానికి నిత్యం వస్తుంటాయి. కృష్ణానది ఇసుక రేవుల వద్దకు లారీలు, ట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి. సచివాలయం,హైకోర్టు,సి ఆర్ డి ఎ తదితర కార్యాలయాలకు జడ్జీలు, అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా ప్రతిరోజూ రాజధానికి వస్తుంటారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సందడి కూడా కనిపిస్తుంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణ ప్రజల్లో కూడా వాహనాల వాడకం పెరిగింది. తుళ్లూరు ప్రాంతాన్ని రాజధానిగా ప్రకటించాక కార్లు, ద్విచక్ర వాహనాల కొనుగోలు బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో రాజధాని రోడ్లపై వాహనాల రాకపోకలు పెరిగాయి. భారీ వాహనాల రాకపోకలు కారణంగా రోడ్లపై నడవడం ఇబ్బందికరంగా ఉందని, ప్రమాదాలు జరుగుతాయేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. .తుళ్లూరు, మందడం, మల్కాపురం, ఉండవల్లి సెంటర్లలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని చెబుతున్నారు. రాజధాని నిర్మాణ సామగ్రిని తరలించే భారీ వాహనాలను ఊళ్ళ మీదుగా కాకుండా ఊరి బయట నుంచి వెళ్లేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వానికి, సిఆర్‌డిఎ అధికారులకు సూచిస్తున్నారు. 2014 - 15 మధ్య కాలంలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలలో 15 మందికి పైగా చనిపోయారని,అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటీవల రాయపూడి - తుళ్లూరు మధ్య లారీ ఢీ కొట్టడంతో అభిషేక్ బాబు అనే బాలుడు చనిపోయాడని, సీడ్ యాక్సెస్ రోడ్డుపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. రాజధాని నిర్మాణ సంస్థలు, సిఆర్‌డిఎ, పోలీస్ శాఖాధికారులు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, వాటితో సరిపెట్టవొద్దని కోరుతున్నారు. సంబంధిత శాఖాధికారులు సమిష్టిగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను త్వరితగతిన తీసుకోవాలని కోరుతున్నారు.

రెండ్రోజుల క్రితం సీడ్ యాక్సెస్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న కారు

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని యాదవ్ పాలెంకు చెందిన రైతు పసుపులేటి శ్రీనివాసరావు(66) ఆదివారం ఉదయం కరెంట్ షాక్‌నకు గురై మరణించారు. చేనుకు నీరు పెట్టేందుకు కరెంటు మోటార్ స్విచ్ ఆఫ్ చేస్తుండగా అతనికి షాక్ తగిలినది. సమీపంలో పనిచేస్తున్న కూలీలు ఇది గ్రహించి హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలిం చారు. అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

విద్యుదాఘాతంతో కూలి మృతి

ప్రజాశక్తి - తెనాలి

విద్యుదాఘాతంతో బీహార్‌కు చెందిన కూలీ మతి చెందిన ఘటన పై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన ఓం ప్రకాష్(41) నాలుగేళ్లుగా మండలంలోని ఖాజీపేట ప్లాస్టిక్ రీ సైక్లింగ్ కంపెనీలో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం కంపెనీలోని డ్రెయ్యర్‌ను శుభ్రం చేస్తుంగా విద్యుదాఘాతానికి గురై వెనక్కు పడడంతో తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని తెనాలిలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మతిచెందినట్టు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణంలోని మారీసు పేటకు చెందిన అన్నపురెడ్డి పవన్ (21) కాల్వకట్ట రోడ్డులో నివాసం ఉంటున్నాడు. పవన్ స్కూటీపై వెళుతుండగా కొత్త వంతెన వద్ద అదుపు తప్పి కింద పడిపోయాడు. డివైడర్‌కు తల తగలడంతో తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

ఆరుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - యడ్లపాడు

వంకాయలపాడు గ్రామంలో అక్రమంగా కోత ముక్క ఆడుతున్న వారిపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుండి రూ. 14,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, విచారణ జరిపుతున్నారు. ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఇలాంటి అక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ ఇంజినీర్‌కు కమిషనర్‌గా అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘంలో మున్సిపల్ ఇంజనీర్ గా పనిచేస్తున్న పి శ్రీకాంత్‌కు మున్సిపల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలు (ఎఫ్.ఎ.సి) అప్పగించారు. సాధారణ బదిలీలలో ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన బి శేషన్న నంద్యాలకు బదిలీ కాగా, అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న వి లక్ష్మీపతిరావును కు కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే ఆయన ఆగస్టు నెలాఖరుకు అంటే ఆదివారంతో పదవీ విరమణ చేసిన నేపథ్యంలో తిరిగి కమిషనర్ గా అదనపు బాధ్యతలను మున్సిపల్ ఇంజనీర్ కు అప్పగిస్తూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

శివరామకృష్ణ, రామసీతమ్మ సేవాట్రస్ట్ వితరణ

విద్యార్థులకు ఉపకారవేతనాలు, మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గోలివారివీధిలోని దామర్ల శివరామకృష్ణ, రామసీతమ్మ సేవాట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మార్కండేయ పద్మశాలీయ కళ్యాణమంలో1100 పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ యేడాది ట్రస్టు తరపున ఐలవరం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రోడ్డు నిర్మాణం కోసం రూ.3 లక్షలు, బీటెక్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదువున్న ప్రతిభావంతుడైన పేద విద్యార్థి తిరువీధుల వెంకట నాగదేవ్ రూ.75వేలు, ఎంసీఏ విద్యార్థి జొన్నాదుల నితీష్ కుమార్ కు రూ.60వేలు, చలపతి ఇనిస్టిట్యూట్‌లో చదువుతున్న విద్యార్థినికి బస్ పాస్ నిమిత్తం రూ.14,400 ఆర్థికసహాయం అందించినట్లు శ్రీనివాసరావు వివరించారు. నర్సింగ్ కోర్సు చదువుతున్న కాటూరి లహరికి రూ.31,500, వీజే జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థి అందె మధువీణకు రూ.24,400 ఆర్థికసాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. రత్నాలచెరువులోని బీఎన్నార్ ప్రాథమిక పాఠశాలకు ఐరన్ బీరువా అందజేశారు. అవసరాలు ఉన్న వారు మంగళగిరి-తెనాలి రోడ్డులో గోలివారి వీధిలో గల దామర్ల శివరామకృష్ణ, రామసీతమ్మ సేవాట్రస్టును సంప్రదించాలని శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో ట్రస్టీలు వెనిగంళ్ల శివప్రసాద్, మాచర్ల భానుప్రసాద్, ఊట్ల సత్యనారాయణ, దామర్ల శోభన్ బాబు, ఆకురాతి కిరణ్, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-దుగ్గిరాల : మండల పరిధిలోని పెద్దపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు క్రొత్త లైను ఏర్పాటు చేస్తున్నందున సబ్ స్టేషన్ పరిధిలోని పెద్దపాలెం చిన్నపాలెం పేరుకలపూడి చుక్కపల్లి వారి పాలెం గ్రామాలకు, పొలాలకు సోమవారం తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు దుగ్గిరాల ఏఈ కె గోపి తెలిపారు. మద్యాహ్నం 1గంట నుండి సాయంత్రం5:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ప్రొఫెసర్ రతన్‌లాల్

దళిత, బహు జనులను కూడా అభివృద్ధిలో భాగ స్వాముల్ని చేసేందుకు రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత బహుజనులు అందరిపైనా ఉందని ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రతన్‌లాల్ అన్నారు. ఆదివారం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగం- సామాజిక న్యాయం అనే అంశంపై బిపి మండల్‌సేన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.భారత రాజ్యాంగాన్ని మొదటి నుండి వ్యతిరేకిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి సామాజిక న్యాయాన్ని చిన్న చూపు చూస్తున్నాయని, రాజ్యాంగం స్థానంలో మనుధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నాయని అన్నారు. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత అనాటి కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేసిందన్నారు. ప్రస్తుతం బిజెపి మాత్రం రాజ్యాంగంలోని సామ్యవాద, లౌకికవాద ఆలోచనకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. అంబేద్కర్ పేరుతో పనిచేస్తున్న అనేక పార్టీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మనువాదులతో కలిసి ఎదుగుతూ అంబేద్కర్ జీవిత ఆశానికి విరుద్ధంగా దళితులకు ద్రోహం చేయటం బాధాకరమని అన్నారు. సమావేశానికి ముందుగా అమరావతి రోడ్డులోని బిపి మండల్ విగ్రహానికి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్, లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆపరేషన్ డివిజన్ తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రత్తిపాడు 220 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో 160 ఎంవిఎ విద్యుత్ నియంత్రిక నిర్వహణ పనులు జరుగుతున్న కారణంగా నేటి నుంచి సెప్టెంబర్ 9 వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడవచ్చన్నారు. ఈ కారణంగా మండలంలోని పలు గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు.

దోమల నివారణ ఫాగింగ్

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల కేంద్రం తుళ్లూరులో దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం రాత్రి గ్రామంలోని వీధుల్లో ఫాగింగ్ చేయించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమలు వ్యాప్తి అధికంగా అవకాశం ఉన్నందున నివారణకు చర్యలు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి ఆర్ రమణ చెప్పారు.

నిమజ్జనంలో అపశృతి

పెట్రోలు డబ్బాతో మహిళల ఆందోళన

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శుద్ధపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి వినాయక నిమజ్జన మహోత్సవం సందర్భంగా ఒకే పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. నిమజ్జన ఊరేగింపులో ఒకరి సామాజిక వర్గాన్ని కించపరిచేలా కృష్ణుడి గుడి దగ్గర పాటలు పెట్టారని జరిగిన వాదోపవాదనుల ఘర్షణకు దారితీసింది. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకోవడం వలన దాదాపు ఎనిమిది మందికి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి నుండి గ్రామంలో పోలీసులు మొహరించి పహారా సాగిస్తున్నారు. ఘటనపై ఒక వర్గానికి చెందిన మహిళలు, పోలీసులు తమపై జులుం చూపిస్తున్నారని, ఆరోపిస్తున్నారు. తమ వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని , గ్రామంలో దుకాణలేవి తీయడం లేదు. జ్వరాలుతో వున్న చిన్న పిల్లలకు మందులు తెచ్చుకునేందుకు కూడా అవకాశం లేదని, న్యాయం జరిగే వరకు నిరసన చేస్తామని తమకు న్యాయం చేయకపోతే పెట్రోల్ తో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని , పెట్రోల్ డబ్బాతో మహిళలు ఆందోళన నిర్వహించారు .

నిరసన తెలుపుతున్న మహిళలు

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో..

ఓ.యస్. 142/2021

బిట్వీన్ :

వంకాయల విజయలక్ష్మి - వాది

మరియు

గండా చిన్న కోటేశ్వరావు - ప్రతివాది

ప్రతివాది: గుండా చిన్న కోటేశ్వరరావు, తండ్రి వెంకటేశ్వర్లు, R/O. శెనగపప్పు మిల్లు, బస్టాండ్ దగ్గర, ఎ.యం.జి.స్కూల్ ఎదురు, చిలకలూరిపేట టౌన్, పల్నాడు జిల్లా.

పై నంబర్ దావాలో వాది పరిహారం నిమిత్తం మీపై దావా వేసి వుండుట వలన మీరు స్వతహాగా గాని, లేక మీ తరపు న్యాయవాది ద్వారా గానీ ది. 15-09-2025న ఉదయం 10-30 గం॥లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచడమైనది. లేనియెడల మీకు పరోక్షంగా దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టు వారు తీసుకొనగలరని దావాను తీర్మానం చేయగలరని పై కోర్టు వారి ఉత్తర్వులు మేరకు మీకు తెలియజేయడమైనది.

ఇట్లు,

ఆర్. సాంబశివరావు

అడ్వకేట్, పిడుగురాళ్ళ. సెల్ : 9440438199

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్ జడ్జి (సివిల్ డివిజన్) వారి కోర్టులో..

ఓ.యస్. 86/2024

బిట్వీన్ :

గోపు నరసింహారావు - వాది /పిటీషనర్

మరియు

గోపు ఆదినారాయణ

మరియు 5 ఇతరులు - ప్రతివాదులు /రెస్పాన్‌డెంట్స్

7వ ప్రతివాది / రెస్పాన్‌డెంట్ : వడ్లమూడి శ్రీనివాసరావు, తండ్రి కోటేశ్వరరావు, డోర్ నెం. 4-21-26, ప్లాట్ నెం. 401, జె.ఆర్. టవర్స్, 3వ లైను, చైతన్యపురి, గుంటూరు సిటీ & జిల్లా.

పై నంబర్ దావాలో వాది పరిహారం నిమిత్తం మీపై దావా మరియు దావాలో పిటీషన్ వేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని ది. 04-09-2025న ఉదయం 10-30 గం॥లకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచడమైనది. లేని యెడల మీకు పరోక్షంగా దావాలో విచారణ జరిపి తగిన నిర్ణయం పై కోర్టువారు తీసుకొనగలరని పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు తెలియజేయడమైనది.

ఇట్లు,

షేక్ ఈసాప్రేమ్

అడ్వకేట్, పిడుగురాళ్ళ. సెల్ : 77939778646

ఉపాధి హామీ కూలీలకు రూ.3.77 కోట్ల బకాయి

ప్రజాశక్తి - పెదకూరపాడు

గ్రామాల్లో కూలీల వలసలు నివారించటం, సొంతూళ్లోనే పని చూపించి వారికి పూట గడవడానికి దోహద పడాల్సిన ఉపాధి హామీ చట్టాన్ని పాలకులు నీరుగారుస్తున్నారు. కూలీలకు రూ.3 కోట్లకుపైగా బకాయిలు పెట్టడం ద్వారా చట్టం లక్ష్యానికే తూట్లు పొడుస్తున్నట్లయింది. పెదకూరపాడు మండలంలోని 20 గ్రామాల్లో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుండి ఇప్పటివరకు రెండు లక్షల 1327 పని దినాలు కూలీలు పని చేశారు. ఇందుకుగాను రూ.5 కోట్ల 83 లక్షల 84 వేల 933 కూలీలకు చెల్లించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు రూ.రెండు కోట్ల 6 లక్షల 13 వేల 378 చెల్లించారు. ఇంకా రూ.3 కోట్ల 77 లక్షల 71 వేల 555 చెల్లించాల్సి ఉంది. జూన్ 1వ తేదీ నుంచి పని చేసిన పని దినాలకు కూలి అసలివ్వలేదు. వాస్తవంగా రోజు కూలి రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుండగా రూ.307 మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. వాస్తవంలో ప్రస్తుతం పని దినాలకు, పడిన కూలికి లెక్కిస్తే రూ.290 మాత్రమే కూలీలకు ఇస్తున్నారు. ఈ లెక్కన కూలీలు రూ.34 లక్షలకుపైగా కూలీలు నష్టపోయారు. ఇందులోనూ నెలల తరబడి బకాయిలు ఉంచుతున్నారు. ఇదేమని ఉపాధి హామీ సిబ్బంది, అధికారులను అడుగుతుంటే ప్రభుత్వమే విడుదల చేయలేదని చెబుతున్నారు.

రూ.9 వేలు రావాలి

బి.సాంబశివరావు, కూలి, పెదకూరపాడు.

మాకు రావాల్సిన కూలీ మా బ్యాంకు ఖాతాలో జమవ్వాలి. జూన్ నుంచి బిల్లులు పడటం లేదని సిబ్బంది అంటున్నారు. మేము 5 వారాలు పనిచేశాం. రూ.9 వేలు రావాలి.

సౌత్ ఇండియా కరాటే పోటీల్లో సత్తెనపల్లి విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సౌత్ ఇండియా జోనల్ కరాటే పోటీల్లో సత్తెనపల్లి చెందిన షికోకాయ్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు కోరమంగళ ఇండోర్ స్టేడియంలో ఈనెల 30, 31 తేదీల్లోసౌత్ ఇండియా జోనల్ కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సత్తెనపల్లి పట్టణానికి చెందిన షికోకాయ్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు కటా విభాగంలో 5 బంగారు, ఒక బ్రాంజ్ మెడల్స్ సాధించారు. బాలికల కటా విభాగంలో బి.అక్షయరెడ్డి (గోల్డ్ మెడల్) బాలుర కటా విభాగంలో బి.టిష్యంత్ (గోల్డ్ మెడల్), ఎంవి బాలాజీ (గోల్డ్ మెడల్), ఎల్.కిరీట్ (గోల్డ్ మెడల్) ఎల్.గేష్ణు ఆషిత్ (గోల్డ్ మెడల్), బి.సత్యనారాయణ (బ్రాంజ్ మెడల్) సాధించారు. వీరిని అకాడమీ ఆర్గనైజర్ అనుముల వీరబ్రహ్మం, అడ్వైజర్ అనుముల రాంబాబు అభినందించారు.

ఆరుద్రకు ఘన నివాళులు

ప్రజాశక్తి - పెదకూరపాడు : అభ్యుదయ కవి ఆరుద్ర రచనలు సమాజానికి ఆదర్శమని, మార్గదర్శకత్వమని పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ప్రతినిధులు అన్నారు. ఆరుద్ర శత జయంతి సందర్భంగా స్థానిక గ్రంథాలయం వద్ద ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్రత, శాస్త్రీయత, స్పష్టత, వినమ్రత ఆరుద్ర రచనలలో ఉంటాయన్నారు. శ్రమజీవులకు, మహిళలకు గౌరవం ఇచ్చిన ఎన్నో రచనలు గేయాలు రచించాడన్నారు. తెలుగు సాహిత్య చరిత్రకు పునాదులు వేసిన వ్యక్తి ఆరుద్ర అన్నారు. వామపక్ష దృక్పథంతో అనేక రంగాల్లో సామాజిక పరిణామ చరిత్రను అక్షరబద్ధం చేయడానికి చివరిదాకా అంకితమయ్యాడని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాకవి డి.శేషారావు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ గుప్తా వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బి.రాంగోపాల్రావు, మాజీ ఎంపీపీ జి.బాబురావు, పి.సత్యనారాయణ, షేక్ బాబు, ఎ.సంజీవరావు, కె.నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట : జన విజ్ఞాన వేదిక, షేక్ లాలూ దాదా సాహెబ్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఆరుద్ర శత జయంతి నిర్వహించారు. ఆరుద్ర జీవిత విశేషాలు, రచనలను విద్యార్థులకు సాహితీ విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు వివరించారు. ఆరుద్ర రాసిన పాటలు పాడి వినిపించారు. ఈ సందర్భంగా 25 రకాల బాలసాహిత్య పుస్తకాలను హాస్టల్ గ్రంథాలయానికి అందజేశారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దార్ల బుజ్జిబాబు, లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, వైఎంసిఎ అధ్యక్షులు చుక్క విన్సెంట్ పాల్, హాస్టల్ వార్డెన్ అంకమ్మరాజు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు జాషువా పేరు పెట్టాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా పేరును పల్నాడు జిల్లాకు పెట్టాలని రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. నరసరావుపేటలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన్‌లో పల్నాడు గుర్రం జాషువా జిల్లా సాధన సమితి, పల్నాడు జిల్లా బలహీన వర్గాల ఐక్యవేదిక, బిసి సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ హాజరై మాట్లాడారు. గుర్రం జాషువా గొప్ప కవి, సామాజిక సంస్కర్త అని కొనియాడారు. వివక్ష, అసమానతలు, దళితుల బాధలను ఆయన శక్తివంతంగా రాశారని, సమాజంలో మార్పు తీసుకురావడానికి జాషువా రచనలు ప్రేరణనిచ్చాయని చెప్పారు. 'గబ్బిలం' మహాకావ్యం ఆలయాల్లో జాతి భేదాలని అద్భుతంగా వివరిస్తూ, కాళిదాసు 'మేఘదూతం' స్థాయి దళిత ఉత్తమత్వాన్ని చూపిస్తుందన్నారు. 'కష్ట చరిత్ర' వంటి రచనలు సాహిత్య అకాడమీ అవార్డు పొంది, బలహీన వర్గాల జీవితాలను మార్చాయన్నారు. ప్రస్తుత సమాజంలో కులం, మతం, ధనం వెంట పరుగులు పెడుతున్న మనుషుల గురించి విమర్శించారు. 'అభ్యుదయ భావాలు కలిగి, కుల, మతాలకు తీతంగా బడుగు, బలహీన వర్గాల అందరూ సామాజిక చైతన్యం పొందాలన్నారు. గుర్రం జాషువా సాహిత్యం, సామాజిక సామరస్యానికి, దళిత ఉద్యమానికి చేసిన సేవలను ప్రశంసిస్తూ, జిల్లా పేరు మార్పుకు మద్దతు తెలపారు. గుర్రం జాషువా ఆదర్శాలను ప్రచారం చేసి, జిల్లా నామకరణానికి ప్రభుత్వాన్ని ఆకర్షించాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు.

అడవి జంతువులు, పక్షుల కోసం విత్తన బంతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రకతి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'సేవ్ ఎర్త్ - సేవ్ లైఫ్' సంస్థ ఆధ్వర్యంలో కోటప్పకొండపై సీతాఫల, మరికొన్ని ఇతర విత్తన బంతులను వెదజల్లే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. అడవి జంతువులు, వన్యప్రాణులు, పక్షుల ఆహార అవసరాలను తీర్చడానికి సంస్థ స్థాపకుడు డాక్టర్ నాగిరెడ్డి గోగుల్ నేతత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విత్తన బంతులను వెదజల్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అడవి జంతువులు, వన్యప్రాణులు, పక్షులు ఆహారం కోసం కోటప్పకొండ అడవి ప్రాంతంలో విత్తన బంతులను వెదజల్లామన్నారు. అడవుల విశిష్టతను వివరిస్తూ అడవులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అడవులు మన జీవనానికి అంతర్భాగమేనని, వాటిని రక్షించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు ఆక్సిజన్, జీవనాధారాలను అందించవచ్చని అన్నారు. ప్రకృతి సంరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో కోటప్పకొండ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, కేంద్ర, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత డాక్టర్ ప్రకతి ప్రకాష్, 'సేవ్ ఎర్త్ - సేవ్ లైఫ్' బృందం సభ్యులు పాల్గొన్నారు.

సరికొండ లక్ష్మమ్మకు సేవా కార్యక్రమాలతో నివాళులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మూర్తీభవించిన మానవతావాది సరికొండ లక్ష్మమ్మ అని రైతు సంఘం నాయకులు గద్దె చలమయ్య అన్నారు. స్థానిక రాజులు కాలనీలోని ఆమె నివాసంలో ఆదివారం జరిగిన లక్ష్మమ్మ 10వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం చలమయ్య మాట్లాడుతూ లక్ష్మమ్మ సిపిఎం కార్యకర్తగా, మహిళా సంఘంలో పనిచేస్తూ వ్యవసాయ కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించారని చెప్పారు. లక్ష్మమ్మ, ఆమె భర్త సిపిఎం సీనియర్ నాయకులైన సరికొండ రామలింగరాజు నిరుపేద కుటుంబానికి చెందినవారే అయినా వారికొచ్చే అతి కొద్ది ఆదాయంలోనే తమ బిడ్డలను ఉన్నతమైన చదువులు చదివించి ప్రయోజకులను చేశారని అన్నారు. చదువుతోనే జీవితాలను మార్చుకోగలమనే సంకల్పంతో లక్ష్మమ్మ బిడ్డలను చదివించుకోవడమే కాకుండా తోటి వారికి సహాయ పడాలనే సదుద్దేశంతో తమ చుట్టూ ఉన్న వారిని ఆదరించే వారన తెలిపారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలనే స్ఫూర్తితో ఆమె భర్త రామలింగరాజు, కుమారులు లెనిన్‌బాబు, చిన్నబాబు, కోడలు పద్మ, కుమార్తె వెంకాయమ్మ, మనుమళ్లు సంపత్ కుమార్, శివప్రసాద్, ఆదిత్య, శరత్ చంద్ర, మనమరాళ్లు శ్రావ్య, పావని వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది మాదిరే ఇప్పుడు కూడా లక్ష్మమ్మ సంస్మరణ సభ నిర్వహించి ఏడుగురు పేద విద్యార్థులను గుర్తించి వారికి రూ.6 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం మంచి విషయమన్నారు. అనంతరం ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో భోజనం ఏర్పాటు చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో సభలో గుంటూరు విజయకుమార్, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులు నాయక్, జియావుద్దీన్, తౌషీద్, ఎస్.రామకృష్ణంరాజు, డి.విమల, కె.శివదుర్గారావు, ఎ.వీర బ్రహ్మం, పి.సూర్యప్రకాశరావు, పి.ప్రభాకర్, పి.మహేష్, షేక్ సాయిబా, మస్తాన్‌వలి, జి.ఉమశ్రీ, జి.రజిని, ఎం.జ్యోతి, ఎ.సీత, ఎం.విజయ్, రవికిరణ్ పాల్గొన్నారు.

రైతులకు యూరియా కొరతను తీర్చాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు

ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రైతాంగం ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా కొరతను నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు కోరారు. ఆదివారం పెదకాకాని సిపిఎం కార్యాలయంలో నాయకులు ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఎస్‌కెల ద్వారా యూరియాను సప్లయ్ చేయాలని, ఎరువుల బ్లాక్‌మార్కెట్‌ను నివారించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతను నివారించడంలో విఫలమయ్యిందన్నారు. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు మొదటిసారి వేసిన వరి పంట దెబ్బతిన్నదని, రెండవసారి వేసిన పంట మొలకెత్తిన సమయంలో యూరియా కొరత వెంటాడుతుందన్నారు. గుంటూరు ఛానల్, కొండవీటి వాగు ఇతర పంట కాల్వలు తెగి నీరు పొలాలు, గ్రామాలలోని పేదల కాలనీలపై పడి పంటలు, ఇళ్లు మునిగిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కట్టలను మరమ్మతులు చేయాలని కోరారు. కౌలు రైతులకు యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపుకార్డులు ఇచ్చి పంట రుణాలు మంజూరు చేయాలని కోరారు. రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి మాట్లాడుతు మండలంలో మేజర్ పంచాయతీ అయిన నంబూరులో వర్షం వస్తే గ్రామంలోని నాలుగువైపులా ఉన్న వాగులు పొంగి పంట పొలాలను ముంచెత్తుతున్నాయని, గ్రామంలోకి రాకపోకలు స్థంబించి పోతున్నాయన్నారు. అస్థవ్యస్థంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, నాలుగు వైపులా హైలెవల్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. మండలంలోని సుందరయ్యనగర్, ఎన్టీఆర్‌కాలనీ, వడ్డెర కాలనీ, ఎస్‌టి కాలనీల్లో దీర్ఘకాలంగాఇళ్లు వేసుకుని నివాసముంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని,లేనిచో ఆందోళనకు పూనుకుంటామని తెలిపారు. సమావేశంలో నాయకులు కె ఆదం, ఎస్ నీలాంబర్, బి సాంబయ్య, కె రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

బోధనేతర అంశాలు తగ్గించాలని నిరసనలు : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

బోధనేతర అంశాలు పెంచి, ఉపాధ్యాయుల్ని బోధనకు దూరం చేయటంపై సెప్టెంబర్‌లో నిరసన కార్యక్రమాలు చేపడతామని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమకుమారి తెలిపారు. స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శృతిమించిన పరీక్షా విధానం విద్యావిధానికి పూర్తి నష్టం కలిగిస్తుందన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ పరీక్షలు, మూల్యాంకన విధానాన్ని సరిదిద్దాలని కోరారు. ఇటీవల కాలంలో ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలు, జవాబులు చూస్తుంటే ఇవి విద్యార్థులకు శిక్షలుగా ఉన్నాయన్నారు. ప్రశ్నాపత్రం మూల్యాంకనం, మార్కుల నమోదు ఉపాధ్యాయులను వారం రోజులు బోధనకు దూరం చేశాయన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఉద్యోగులకు నాలుగు విడతల డిఎ ఇవ్వాల్సి ఉండగా, 1 డిఎ కూడా ఇవ్వకపోవటం, పిఆర్‌సి గడువు దాటి రెండేళ్లు అవుతున్నా కనీసం కమిటీ కూడా ఏర్పాటు చేయకపోవటం ఉద్యోగుల్ని తీవ్ర అసంతృప్తికి గురి చేస్తుందని, దీనిపై త్వరలోనే పోరాట కార్యక్రమం చేపడతామన్నారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం.డి.దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, జి.వెంకటేశ్వర్లు, ఎండి.షకీలాబేగం, ఎం.గోవిందయ్య, ఎ.శ్రీనివాసరావు, కె.కేదార్నాద్, కె.రంగారావు, బి.ప్రసాద్, కె.కామాక్షి, ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాధర్

19న ఆటో డ్రైవర్ల చలో విజయవాడ

ప్రజాశక్తి మంగళగిరి

సెప్టెంబర్ 19వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐ టియు సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు పిలుపు నిచ్చారు. ఆదివారం రాత్రి మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో నవులూరు ఆటో స్టాండ్ సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ సమావేశానికి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. రాఘవులు మాట్లాడుతూ ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జీవో నెంబర్ 21 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి టి శ్రీ రాములు మాట్లాడుతూ ఉపాధి కోల్పోయిన రవాణా కార్మికులకు రూ. 25 వేలు ఇవ్వాలని అన్నారు. సమావేశంలో రహంతుల్లా, గోపి పాల్గొన్నారు.

సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జేవి రాఘవులు

సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- తాడేపల్లి

విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలను చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి పిలుపునిచ్చారు. ఆవల నారాయణ అధ్యక్షతన ఆదివారం నాడు ఉండవల్లిలో జరిగిన ఉండవల్లి మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ కార్మిక వర్గ దిక్సూచి, సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయని, మహాసభల సందర్భంగా విశాఖ పట్టణంలో జరగనున్న కార్మిక మహా ర్యాలీలో 8రాజధాని నుండి అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎన్నో ఏళ్ల పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం హరించి వేసేందుకు లేబర్ కోడులను తీసుకువచ్చిందని విమర్శించారు. లేబర్ కోడ్ లు అమలు జరిగితే ఇవి కార్మికులకు ఉరి తాళ్లుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడులను, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని రవి కోరారు. పాలకులు కార్పొరేట్ల అనుకూల విధానాలు చేపడుతూ, కార్మిక వర్గాన్ని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ తరుణంలో విశాఖలో జరుగుతున్న సిఐటి యు అఖిల భారత మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉండవల్లి కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆవుల నారాయణ ,కార్యదర్శిగా మాగులూరి స్వర్ణకుమారి మరో 9 మందితో కమిటీ ఎన్నికయింది.

ప్రజాశక్తి - తాడేపల్లి

ఆదివారం తాడేపల్లిలోని సుందరయ్య నగరు మహానాడు ఏరియా సిఐటియు ఆయా రంగాల ముఖ్యుల సమన్వయ కమిటీ సమావేశం లో సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐటియు మహానాడు సుందరయ్య నగరు కన్వీనర్ గా నాగమణి, కో కన్వీనర్లుగా రమణ, చంద్రశేఖర్, ఖాజావలి, కే దుర్గారావు, కనకదుర్గ లను ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం

104 ఎంఎంయు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

104 మొబైల్ మెడికల్ యూనిట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి దశల వారీ ఆందోళన చేపడతామని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు అన్నారు. ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో కె.సత్యరాజు అధ్యక్షతన జరిగిన 104 ఎంప్లాయిస్ యూనియన్ విస్తృత సమావేశంలో లక్ష్మణ రావు మాట్లాడుతూ భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం నుండి ఉద్యోగులకు తగ్గించిన వేతనాలతో సహా చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల వేతనాలు పెంచాలన్నారు. గత యాజమాన్యమైన అరబిందో నుంచి రావాల్సిన అన్ని బకాయిలను ఉద్యోగులకు చెల్లించే విధంగా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని అన్నారు. 104లో స్లాబ్‌పద్ధతి అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు అమలు అయ్యే లీవులు, ఎర్న్‌లీవులు, పబ్లిక్ హాలిడేలు, గుర్తింపు కార్డులు, పేస్లిప్లు ఇవ్వాలన్నారు. వాహనాలకు సరిపడిన సిబ్బందిని నియమించాలని, అవసరమైన బఫర్‌జోన్ ఉద్యోగులను నియ మించాలన్నారు. వాహనాలు ఏళ్ల తరబడి రిపేర్ చేయక ఇబ్బంది పడుతున్నారని, అన్ని రకాల రిపేర్లను చేయించాలన్నారు. రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్క ఉద్యోగికి కల్పించాలన్నారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ పూర్తిస్థాయిలో అవ్వడం జరిగే విధంగా, ఈఎస్ఐ దాటిన వారికి హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో జరిగేటటువంటి ఆందోళనలో ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులుగా గోరంట్ల సురేష్, కార్యదర్శిగా ఆలూరి శ్రీహర్ష, కోశాధికారి ఐ.నాగులు, ఉపాధ్యక్షులు కె.సత్తిరాజు, సహాయ కార్యదర్శి బి.బాలకష్ణ, కమిటీ సభ్యులుగా విజయ్‌కుమార్, ఏడుకొండలు, సురేష్, సాయిరాం, విజయ్ తదితరులను ఎన్నుకున్నారు.

మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి సిఐటియు రూరల్ కమిటీ కార్యదర్శి వుద్దంటి దుర్గారావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు గ్రామంలోని శ్రీ నిమ్మగడ్డ రామ్మోహనరావు విజ్ఞాన కేంద్రంలో ప్రవీణ్ అధ్యక్షతన మున్సిపల్ వర్కర్స్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన నాటి నుండి కార్మికులు అనేక పోరాటాలు ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే విధంగా లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మిక హక్కులను హరిస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికుల పక్షాన సిఐటియు పోరాడుతుందని తెలిపారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ వర్కర్స్‌గా తీసుకోవాలని పోరాటాలు చేస్తున్నది సిఐటియు అని, గత ప్రభుత్వ కాలంలో 17 రోజులు సమ్మె చేసి కొన్ని డిమాండ్లు సాధించుకున్నామంటే అది సంఘం ద్వారా సాధ్యమైందని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు కొరకు కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం గ్రామ నూతన కమిటీ కి అధ్యక్షకార్యదర్శులుగా కనిగళ్ళ మురహరి, నల్లగొండ రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఈగ రాజు సహాయ కార్యదర్శిగా పొట్లూరి రిబ్బ కోశాధికారిగా తమ్మిశెట్టి నాగశివను ఎన్ను కున్నారు. సమావేశంలో మున్సిపల్ కార్మికులు మాంకాలమ్మ పి శీను మంగమ్మ పోలమ్మ కనకయ్య బాజీ బి.శీను పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పెనుగొండ వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, వాసవి మిత్ర మండలి, మహిళా మిత్ర మండలి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి దేవస్థానం వద్ద శ్రీనివాస కళ్యాణ మండపంలో పేద ఆర్యవైశ్య మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఒక్కొక్క విద్యార్థికి రూ. 3 వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా సంస్థలు 15 ఏళ్లుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం పట్ల అభినందించారు. సేవలు సమాజంలో ఆర్యవైశ్యుల విద్యాస్థాయిలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్త, ఊరా భాస్కరరావు, ఆర్యవైశ్య నాయకులు, స్కాలర్షిప్స్ పొందిన మెరిట్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న కమలారామ్

కవి కమలారామ్‌కు "తెలుగు తేజం" అవార్డు

ప్రజాశక్తి - వినుకొండ

అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయఅధ్యక్షురాలు ఈశ్వరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక మైన తెలుగుతేజం పురస్కారం వినుకొండ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవాధ్యక్షులు, రచయిత జీ కమలారామ్‌ను ఎంపిక చేసి అందజేసినట్లు ప్రతాప్ తెలిపారు. ఆదివారం నరసరావు పేటలో నిర్వహించిన తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు భాష సంబరాలు కార్యక్రమంలో ఈ అవార్డును అందజేసినట్లు ఈశ్వరి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సాహితీ, కళా రంగంలో సేవలు చేస్తున్న రచయితలకు ఈ అవార్డును ప్రకటించినట్లు శ్రీశ్రీ కళా వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి తెలిపారు. ఇప్పటికే కవిరత్న, కళారత్న, సాహితిరత్న, నంది అవార్డులు పొందిన కమలారామ్ తెలుగు తేజం అవార్డుకు ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక వారికి ధన్యవాదాలు తెలిపారు. కమలారామ్‌ని పట్టణ పుర ప్రముఖులు, మిత్రులు, కవులు, జన విజ్ఞాన వేదిక నాయకులు, జాషువా సమాఖ్య సభ్యులు అభినందనలు తెలిపారు.

ఆ.ఓపా కమిటీలో ముగ్గురికి చోటు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గుంటూరు జిల్లా ఆర్యవైశ్య ఆఫీసియేల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్‌లో సత్తెనపల్లి పట్టణానికి చెందిన ముగురికి పదవులు లభించాయి. గుంటూరులో అరండల్‌పేట ఆ.వో.పా కార్యా లయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముగ్గురుకి చోటు దక్కింది. సత్తెనపల్లి పట్టణానికి చెందిన చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ యక్కల సుధాకరరావును జిల్లా ఉపాధ్యక్షులుగా, న్యాయవాదులు చలువాది చిన సత్యనారాయణ, దివ్వెల శ్రీనివాసరావును జిల్లా కమిటీ సభ్యులుగా నియమితుల య్యారు జిల్లా అధ్యక్షులు చింత కబుష్ణారావు నియాపకపు పత్రాలు అందచేశారు. వీరి పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు తడవర్తి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యవర్గం, వివిధ పట్టణాల ఆ.వో.పా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

పట్టిష్ట బందోబస్తు మధ్య వినాయక నిమజ్జనాలు

వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి- మాచర్ల

మాచర్ల చుట్టు పక్కల గ్రామాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను అయిదవ రోజు ఆదివారం పెద్ద ఎత్తున నిమజ్జనాలకు తరలివెళ్లాయి. పూజల అనంతరం విగ్రహాలను ట్రాక్టర్ల, లారీలపై ఎక్కించి ఊరేగింపు చేపట్టారు. డిజె, తీన్మార్లత పురవీధులు హోరెత్తాయి. ఊరేగింపులో మహిళల కోలాటాలు, కుర్రాళ్ళు డాన్సులకు అలరించాయి. విగ్రహాల ఊరేగింపుతో పట్టణంలో సందడి ఏర్పడింది. బాణాసంచా కాల్చుతూ ఉత్సాహంగా ఊరేగింపు జరిపారు. పెద్ద ఎత్తున మహిళలు నిమజ్జన ర్యాలీల్లో పాల్గొని రంగులు చల్లూకుంటూ, నృత్యాలు చేశారు. అనంతరం తాళ్ళపల్లి, జమ్మలమడక రహదారిలోని నాగార్జునసాగర్ కుడి కాల్వలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఆదివారం సెలవు కావటం తో నిమజ్జన కార్యక్రమాల్లో చిన్నాపెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పట్టిష్ట బందోబస్తు

మాచర్ల పట్టణం పరిసర గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాల్లో సుమారు 50 విగ్రహాలు నిమజ్జనాలకు తరలిపోవటంతో సిఐ ప్రభాకర్, ఎస్ఐలు వెంకట్రావు, రూరల్ ఎస్ఐ సంధ్యారాణిలు ప్రత్యేక పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గత అనుభవాలను దృష్టిలో వుంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెన్షన్‌లో రూ.లక్ష అదృశ్యం

పోలీస్ స్టేషన్‌కు చేరిన సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి- మాచర్ల

ఒకటవ తేదీ నుంచి లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన వివిధ రకాల పెన్షన్ నగదును పట్టణంలోని ఓ సచివాలయం ఉద్యోగులు శనివారం బ్యాంకు నుంచి విత్‌డ్రా చేసుకుని ఉద్యోగులు పంచుకునే సమయంలో రూ.లక్ష తేడా వచ్చింది. దాంతో సచివాలయ సిబ్బంది పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. స్థానిక ఎరుకల కాలనీ 12వ వార్డ్ సచివాలయంలో పరిధిలో ఒకటో తేదీ పింఛన్లు పంపిణీ నిమిత్తం సచివాలయ అధికారి బ్యాంకు నుంచి శనివారం రూ.24 లక్షలు తీసుకొని వచ్చారు. ఆ నగదును సచివాలయంలోని ఐదుగురు ఉద్యోగులకు పంపిణీ చేసే క్రమంలో రూ.లక్ష తక్కువగా ఉంది. లెక్క తేడా వచ్చిన నగదు గురించి ఉద్యోగులను అడగ్గా తమకు తెలియదని చెప్పారు. తక్షణమే సచివాలయ అధికారి పోలీసులను ఆశ్రయించాడు. శనివారం రాత్రి విలేరరులు ఇంటికి వెళ్తున్న సమయంలో స్టేషన్ వద్ద సచివాలయ ఉద్యోగులను చూసి ఏం జరిగిందని ఆరా తీయడంతో ఈ విషయం తెలిసింది.

డాక్టర్ దాసరి రమేష్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - నాదెండ్ల

కొండేపాడు గ్రామ నివాసికి డాక్టర్ దాసరి రమేష్‌కు జాతీయ అవార్డు ప్రదానం చేయటంపై సాతూలూరు అంబేద్కర్ యూత్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కొండేపాడు గ్రామంలోని డాక్టర్ దాసరి రమేష్ సదరన్ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ వారిచే ప్రతిష్టాత్మక డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారం ప్రదానానికి ఎంపికైనట్లుగా సంస్థ నిర్వాహకులు, గౌరవ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు, సంఘ అధ్యక్షులు డాక్టర్ నాగయ్య సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. విద్యారంగంలో ఉపాధ్యా యులు గా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ పురస్కారాన్ని ఇచ్చారు. చలపతి విద్యాసంస్థల ప్రాంగణంలో అధికారికంగా అవార్డు ప్రదానం చేసి, సన్మానించారు.

నాగార్జునకొండలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున కొండలో ఆదివారం పర్యాటకులు సందడి నెలకొంది. సాగర్ అందాలను చూడ్డానికి వచ్చిన వందలాది మంది నాగసిరి, శాంతిసిరి, అగస్త్య లాంచీలలో నాగార్జున కొండకు వెళ్లారు. కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం, అశ్వమేధశాల, స్నానాల గట్టు, బోధి వృక్షం చూశారు. అనంతరం పచ్చని కొండల మధ్య ఉన్న అనుపు, యాంపి స్టేడియం, అశ్వమేధ యగ్నశాల, శ్రీ రంగనాథస్వామి దేవాలయం, 60 అడుగుల ఎత్తునుండి జాలువారే ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు. లాంచీల ద్వారా రూ.1,27,900 ఆదాయం పర్యాటక శాఖకు సమకూరినట్లు అధికారులు తెలిపారు.

జీవిత బీమా చేయించుకోండి

ప్రజాశక్తి- రెంటచింతల

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి వేతన దారులు (60 ఏళ్ల వయసు కలిగిన) ఈ శ్రమ్ ద్వారా జీవిత బీమా చేయించుకోవాలని ఉపాధి హామీ ఎపిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సహకరించాలని కోరారు.

డిఎస్‌సిలో మూడు కొలువులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డిఎస్‌సి-2025 మెరిట్ జాబితాలో నరసరావుపేట కు చెందిన తిరుమలగిరి రామాంజనేయులు మూడు పోస్టులకు అర్హత సాధించాడు. జోన్-3లో పిజిటిలో 16వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్, టీజీటీ పోస్టులకు సెలెక్ట్ అయ్యాడు. 2018 డిఎస్సిలో రామాంజనేయులు 3 మార్కులతో జాబ్ కోల్పోయాడు. ఆ తర్వాత గ్రామ - వార్డు సచివాలయ పరీక్ష ల్లో విజయం సాధించి, పట్టణంలోని 15వ వార్డు సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించాడు. కానీ, ఆ ఉద్యోగంపై ఆసక్తి లేకపోవడంతో ఉద్యోగానికి రిజైన్ చేసి, ఈసారి డిఎస్సి కొట్టాల్సిందేనని పట్టుదలతో 4 ఏళ్ళు ప్రిపేర్ అయ్యాడు. సచివాలయ ఉద్యోగానికి రాజీనామా చేసిన తర్వాత 4ఏళ్ళపాటు తనను బంధువులు, స్నేహితులు తీవ్ర నిరాశకు గురి చేశారని, ఆ సమయంలో కుటుంబ సభ్యులు తనకు ఎంతో ధైర్యం చెప్పడంతో, మానసిక ఒత్తిడిని జయించి డీఎస్సీలో మూడు పోస్టులకు అర్హత సాధించినట్లు రామాంజనేయులు తెలిపాడు. గత డీఎస్సీ లో మూడు మార్కులతో అర్హత సాధించలేకపోయిన తాను ఈసారి మూడు పోస్టులకు అర్హత సాధించడం ఆనందంగా ఉందన్నాడు. కృషి, పట్టుదలతో మొక్కవోని దీక్షగా శ్రమిస్తే, ఏదైనా సాధించ వచ్చని రామాంజనేయులు విషయంలో మరోసారి రుజువు అయింది.

రామాంజనేయులు

అభినందన సన్మాన సభ

ప్రజాశక్తి - వినుకొండ

నూజెండ్ల మండలం పాత నాగిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ మేడూరి మల్లేశ్వరరావు ఉద్యోగ విరమణ మహోత్సవం వినుకొండ పట్టణంలో వివిఎస్‌లో నిర్వహించినట్లు బివి. నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వినుకొండ మండల ఎంఈఓ. జప్రుల, నూజెండ్ల ఎంఈఓ .సత్యనారాయణ మాట్లాడుతూ టీచర్స్ నూతన పోకడలకు అనుకూలంగా ఎప్పటికప్పుడు నూతన పద్ధతులను నేర్చుకుని సాంకేతిక పరిజ్ఞానం పొంది జాతీయస్థాయిలో విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు బివి. నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. జానకి సిహెచ్ వీరప్పయ్య, హెచ్ఎం వై. శ్రీనివాసరావు, కవులు కె.జి. రమేష్, ఎస్ కే. కరీముల్లా, బొల్లా పల్లి ఎంఈఓ పార్వతి, ఇంగ్లీష్ సీనియర్ అధ్యాపకుడు ఎస్ కే. కరీముల్లా, ఉపాధ్యాయ సంఘం నాయకులు పి. మాలతి, ఎం.రవి, బాలు, యు.చంద్రజిత్, యాదవ్‌కట్ట. కోటేశ్వరరావు, గౌస్, హెచ్ఎం శరత్, గంట నాగేశ్వరరావు, సిహెచ్. రామకృష్ణ, నాగేశ్వరరావు, మక్కెన రామారావు, సిహెచ్. చంద్రశేఖర్, దాదాపు 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సభలో ఎంఇఒలు, ఉపాధ్యాయులు

ఉత్తర్వులు అందుకుంటున్న రాజేష్

ఏఐటిఎస్‌సికు మేడికొండ రాజేష్ నేతృత్వం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నేటి నుండి ఈనెల 12 వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరగనున్న ప్రతిష్మాత్మక ఆల్ ఇండియా తల్ సైనిక్ క్యాంప్ (ఏఐటిఎస్సి)లో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్, 23వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్ బాబు ఆంధ్రప్రదేశ్-తెలంగాణ ఎన్.సిసి డైరెక్టరేట్ తరపున డైరెక్టరేట్ కాంటిజెంట్ కమాండర్‌గా ఎంపికయ్యారు. ఇటువంటి గొప్ప బాధ్యతను చేపట్టే అవకాశం రావడం పట్ల లెఫ్టినెంట్ రాజేష్‌బాబు హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన డిడిజి ఎయిర్ కమాండర్ నర్సింగ్ సలాని, కర్నూల్ గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి, కల్నల్ రోడ్రిక్ లాన్స్, 23వ ఆంధ్రప్రదేశ్ బెటాలియన్ కామాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ త్రిపాఠికి, నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన విధానంలో వరిని సాగు చేస్తున్న రైతు

నూతన సాగుపై రైతుల ఆసక్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

హైబ్రిడ్ నూతనవంగడాలు, డ్రోన్లవినియోగం, ఎప్పటికప్పుడు తెగుళ్లను, కీటకాలను అరికట్టే కొత్తగా పురుగు మందులు అందుబాటులోకి వస్తున్నట్లే రైతులు, వ్యవసాయ కూలీలు కూడా నూతనసాగు విధానం అవలంబిస్తు న్నారు. నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పశ్చిమబెంగాల్ నుండి వచ్చిన వ్యవసాయ కూలీలు సాలు పద్ధతిలో నాట్లు వేస్తున్నారు. గ్రామానికి చెందిన కౌలు రైతు తోట మస్తానయ్య నాలుగేళ్ల నుంచి 20 ఎకరాలను కౌలుకు తీసుకున్నారు. సాలు విధానంలో వరి సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధిస్తూ పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన మధ్యవర్తి ద్వారా పశ్చిమ బెంగాల్ నుంచివ్యవసాయ కూలీలను తీసుకువచ్చి పొలాలలో సాలు విధానంపై అవగాహన కల్పిస్తూ ప్రయోజనాలు వివరిస్తున్నారు.

నేటి నుంచి రిజిస్టర్ పోస్ట్ బంద్

ప్రజాశక్తి- రెంటచింతల

భారత తపాలాశాఖ నేటి నుంచి రిజిస్టర్ పోస్ట్ సేవల ను నిలిపివేయనుంది. సేవల క్రమబద్ధీకరణ ట్రాకెంట్ వ్యవస్థ బలోపేతం, ఆధునీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసు కున్నట్లు పోస్టల్ అధికారులు తెలిపారు. గతంలో ముఖ్యమైన పత్రాలు, ఇంటర్వ్యూ కాల్‌లెటర్లు, ఉద్యోగ నియామకాలు, కోర్టు ఉత్తర్వుల ప్రతులను రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపుతూ కొన్నింటికి ఎకనాలెడ్జ్‌మెంట్‌ను జత చేసేవారు. వేగవంతమైన సేవలు అందించే దిశగా ఆ శాఖ ఇటీవల 2.0 సాంకేతికత ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

హోమియో మందులు పంపిణీ

ప్రజాశక్తి - అచ్చంపేట

ఇటీవల కురిసిన వర్షాలకు అచ్చంపేటలోని వీరభద్ర కాలనీలో జ్వరాలు రాకుండా ముందుగానే హోమియో మందులు వాడితే జ్వరాల బారిన పడరని అచ్చంపేట సిపిఎం నాయకులు హనుమంతరావు అన్నారు ఆదివారం అచ్చపేటలో విషజ్వరాలను అరికట్టానికి ఉచిత హోమియో పతి మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలు రాకుండా పిల్లలకు ఒకటి, పెద్దవారికి రెండు మాత్రలు చొప్పున వారానికి ఒకసారి వేసుకోవాలన్నారు. అనంతరం కాలనీ వాసులకు మందులు పంపిణీ చేశారు కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్య దర్శి బుజ్జి మస్తాన్, టౌన్‌పార్టీ కార్యదర్శి సంపంగి ఏడు కొండలు కాలనీవాసులకు మందులు పంపిణీ చేశారు.

ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధాని అమరావతి లోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మెస్‌లో విద్యార్థులకు నాణ్యతలేని, అపరి శుభ్రమైన ఆహారాన్ని పెడుతున్న ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థులు ఎకామిడేషన్, మెస్ ఫీజుల నిమిత్తం రెండు లక్షల రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ వారికి సురక్షితం గాని, నాణ్యతలేని ఆహారం పెట్టడం యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనం నాణ్యత లేని ఆహారం పెడుతూ, విద్యార్థులను అనారోగ్యాల పాలు చేస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఏజెన్సీ పై, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ యాజమాన్యంపై తక్షణం ప్రభుత్వం చర్యలు చేపట్టాలి సిపిఎం రాజధాని కమిటీ డిమాండ్. ఈ మేరకు సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎంరవి ఆదివారం నాడు మంగళగిరిలో ఒక ప్రకటన విడుదల చేశారు. గత 15 రోజుల క్రితం విట్ యూనివర్సిటీలో అపరిశుభ్రమైన ఆహారం విద్యార్థులకు పెట్టడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని,ఆ విషయాన్ని మర్చిపోకముందే శనివారం రాత్రి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాణ్యత లేని ఆహారం పెడుతున్నారంటూ విద్యార్థులు ఆందోళనకు దిగటం యూనివర్సిటీ యాజమాన్యాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇటీవల కాలంలోనే ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మెస్ ఏజెన్సీని గ్రీన్ పెరోల్ నుండి తప్పించి ఫుడ్ ఎక్స్ అనే ఏజెన్సీకి అప్పగించారని వారు విద్యార్థులకు నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తుంటే యూనివర్సిటీ యాజమాన్యం చోద్యం చూస్తుందా అని రవి ప్రశ్నించారు. రాజధాని అమరావతిలో ప్రభుత్వం 171,296 జీవో ల ద్వారా గతంలో అతి తక్కువ ధరకు విట్, ఎస్ఆర్ఎం , యూనివర్సిటీలకు 200 ఎకరాలు భూమిని కేటాయించిందన్నారు ప్రభుత్వం నుండి భూములు యూనివర్సిటీ యాజమాన్యాలు అతి తక్కువ ధరకు తీసుకొని ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలు రాజధానిలో నెలకొల్పుతామని చెప్పి ఆ భూములు ఇచ్చిన రైతుల పిల్లలకు సైతం ఎటువంటి రాయితీలు ఇవ్వకుండా వారివద్ద నుండి కూడా లక్షలాది రూపాయలు ఫీజుల వసూలు చేస్తున్న యూనివర్సిటీల యాజమాన్యం పై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ యాజమాన్యం ఇంకో అడుగు ముందుకేసి రాజధాని ప్రాంతంలో ఉన్న విద్యార్థులు సైతం హాస్టల్లో నే ఉండి మెస్ ఫీజులు చెల్లించాలంటూ ఇటీవల ఒత్తిడి చేశారని అన్నారు. పూలింగ్ చట్టంలో ఉన్న విధంగా రాజధానిలో నిర్మించిన యూనివర్సిటీలలో రాజధాని ప్రాంత విద్యార్థులకు రాయితీలు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ అమలు చేయని యూనివర్సిటీ యాజమాన్యంపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రవి ప్రశ్నించారు. ఇప్పటికైనా యూనివర్సిటీ యాజమాన్యాలు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని, ఆరోగ్య ,భద్రత సూత్రాలను పాటించాలని రవి డిమాండ్ చేశారు.

దీక్షల్లో కూర్చున్న ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

271వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు చట్ట ప్రకారం రావలసిన బకాయిలు కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 271 రోజులకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియూ నాయకులు, ఫ్యాక్టరీ యూనియన్ సభ్యులు ప్రారంభించారు. దీక్షలలో నారదాసు సుబ్బారావు, షైక్‌బాషా, అల్లం విజయశ్రీ, బొందల పాటి నవనీతం,మొలక శారదా కూర్చున్నారు. నాయకులు మాట్లాడుతూ మంత్రి నారాలోకేష్ గతంలో ఇచ్చిన హామీ మేరకు సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరారు. 300కుటుంబాలతో ముడిపడి ఉన్న సమస్యను పరిష్కరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని చెప్పారు. వేముల దుర్గారావు, కూరపాటిస్టీవెన్, బి.అంకయ్య, ఎం.ఆశీర్వాదం, బి.దానయ్య, ఇస్మాయిల్, సుభాని, డి.నాగేశ్వరావు, సూర్య ప్రకాష్, వై సుబ్బారావు, పి హనుమంతరావు, కనకదుర్గమ్మ, టీ దుర్గాభవాని, పాల్గొన్నారు.

ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోండి

ప్రజాశక్తి - తెనాలి : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావే శం ఆదివారం కవి రాజా పార్కులోని అసోసియేషన్ హాల్లో నిర్వహిం చారు. అసోసియేషన్ అధ్యక్షులు మొవ్వ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మైత్రి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్ పాల్గొని షుగర్, బిపి, గుండె సంబంధిత రుగ్మతలపై వృద్ధులు వైద్యుల సలహాలు పాటించాలని, ఆహార నియమాలు, శారీరక వ్యాయామం గురించి వివరించారు. సభ్యులు ఎం.రామ్మూర్తి, కె ఈశ్వర్, హస్గర్ అలీ, పి.పూర్ణచంద్రరావు, పి.కోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

లడ్డు వేలంపాట

ప్రజాశక్తి - తాడేపల్లి

ఆదివారం కొత్తూరులో జరిగిన వీసా విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేలంలో 31కిలోల లడ్డును రూ.3లక్షల,67వేలకు పడుకున్న మేకాశ్రవణ్ రెడ్డి, 11కిలోల లడ్డును రూ.75వేలకు పడుకున్న కారు మూరి సురేంద్రరెడ్డి, మనిహారం రూ.1,01,116 వేలకు దక్కించుకున్నారు. పడు కున్న కేసరి శ్రీనివాస్‌రెడ్డి తాడే పల్లి పట్టణంలోని వైఎస్సార్ సెంటర్ రెండవ రోడ్డులో వీసా విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన విఘ్నేశ్వరుడి పూజా, అన్న దాన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజక వర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి లడ్డు వేలం పాట జరిగింది. వీసా విగ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు భీమిరెడ్డి శరత్ కుమార్ రెడ్డి, గుంటక నితిన్ రెడ్డి, మేకా అంజి రెడ్డి, బద్దిగం సుబ్బా రెడ్డి, రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వినాయక చవితి ఉత్స వాలలో భాగంగా ఐదవ రోజు ఆదివారం ఎంటిఎంసి పరిధి లోని కుంచనపల్లిలో ఫ్రెండ్లీ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాట రూ.2 లక్షల 75 వేల, 116 లకు గ్రామానికి చెందిన చుక్క మధు చేజిక్కించు కున్నారు. అనంతరం కమిటీ యూత్ ఆధ్వర్యంలో వినాయ కుని భక్తి పాటలతో గ్రామంలో ఊరేగిం పును ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ముత్యాల శ్రీనివాసరావు, పూల పవన్‌కుమార్, వడ్డమాను రాంబాబు, జవ్వాజి సత్య నారా యణ, ఎనుముల అర్జునరావు, చుక్క మధు సాంబశివరావు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

లడ్డును దక్కించుకున్న చుక్క మధు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పారడైజ్ అపార్టుమెంట్ వాసులు వినాయక ఉత్సవాలు నిర్వహిం చారు. 15 యేళ్లుగా 50 కుటుంబాలు సమిష్టిగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నిమజ్జనం ఊరేగింపు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. లడ్డు వేలంపాటలో పరుచూరి వెంకటే శ్వరరావు రూ.5100కు లడ్డును దక్కించుకున్నారు.

దానగుణంతో ముందుకెళ్తున్న సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - చేబ్రోలు

వినాయక వేడుకల నిర్వహణకు తన వంతు సహకారంగా చేబ్రోలు గ్రా మానికి చెందిన విందృశ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధి నేత, సోలారాక్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ గట్టు పల్లిసుబ్రహ్మణ్యం రూ.25 వేలు విరాళంగా అంద జేశారు. ఎంతో మంది సంపన్నులు వారికి ఉన్న దాంట్లో కొంత దానం చేసే గుణంతో ముందు కెళ్తు టారు. తన స్వగ్రామమైన చేబ్రోలుతో పాటు పలు చోట్ల పేదలకు, సామాజిక అవస రాల కోసం గట్టుపల్లి సుబ్రహ్మణ్యం దానగుణంతో ముందుకెళ్తున్నారు. చేబ్రోలుకు వచ్చిన సుబ్రహ్మణ్యాన్ని యువత బైక్ ర్యాలీతో ఉత్సవ స్థలానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు సన్మానం చేశారు.

సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న ఆలయ పూజారి

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తాడికొండ : రావెల గ్రామంలో నందమూరి రామయ్య మిత్ర మండలి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారు ఆది వారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా పరీక్షలు చేశారు. శుక్లం ఉన్నవారికి శంకర కంటి ఆసుపత్రిలో చికిత్స అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో 120 మంది పరీక్షలు చేయించు కున్నారని తెలిపారు. డాక్టర్ అనూష, హాస్పిటల్ సిబ్బంది, ఎన్. రామయ్య, కె.రామచంద్రరావు, డి. శ్రీనివాస్, బండ్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచి పాములు పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి - తెనాలి

ఇంటర్మీడియట్ విద్యా పెన్షనర్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఆదివారం స్థానిక బస్టాండ్ ఎదురుగా నున్న విశ్వ జూనియర్ కళాశాల ఆవరణలో వైఎస్‌సి బోస్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పెన్షనర్స్ ఎదు ర్కొంటున్న సమస్యలను చర్చించారు. 2025-27 కాల పరిమితికి అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా వై.ఎస్.సి బోస్, కె నాగేశ్వర రావు, గౌరవాధ్యక్షులుగా జె సాంబిరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం ఆర్ కె శాస్త్రి, ఉపాధ్యక్షులుగా ఎండి ఇక్బాల్ అహ్మద్, వి.గోపాలరావు, కోశాధికారిగా ఆర్ శివ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఎం సత్యనారాయణ, జడ్ పాల్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఏ మురళి, కె.ఆర్ ప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, బి సాంబశివరావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 70, 75 సంవత్సరాల వయసు పూర్తిచేసుకున్న పెన్షనర్లుకు తగ్గించిన అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధరిం చాలని, రావలసిన డిఆర్ బకాయిలు, 11వ పిఆర్సీ బకా యిలు చెల్లించాలని, పెండింగులో ఉన్న డిఆర్‌లను మం జూరు చేయాలని, 12వ పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియ మించి, ఐఆర్ ప్రకటించాలని, డిమాండ్ చేశారు. పెన్షనర్లకు సంబంధించిన సమస్యలపై కార్యాచరణ ప్రకారం ముం దుకు వెళతామని ప్రకటించారు. కార్యక్రమంలో అసోసి యేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వెంకట్రావుకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు వెంకట్రావు మృతి

ప్రజాశక్తి - తెనాలి

టిడిపి సీనియర్ నాయకులు, నేలపాడు ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షులు, వైకుంఠపురం దేవస్థానం మాజీ కార్యవర్గ సభ్యులు కన్నెగంటి వెంకట్రావు(80) ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న కృష్ణ, గుంటూరు పట్టభద్రుల నియో జకవర్గం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేలపాడు చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, ఈదర పూర్ణచంద్, అశోకవర్ధన్ ఉన్నారు.

పాఠశాలకు రోటరీ క్లబ్ వితరణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక బాలికల హైస్కూల్లో రూ.లక్షా, 60 వేలతో మంచినీటి కుళాయిల నిర్మాణానికి రోటరీ క్లబ్ గవర్నర్ ఎస్ వి రాంప్రసాద్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ నిధులు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం వారు వితరణగా అందిస్తు న్నారు. ఆయన మాట్లాడుతూ 400 మంది బాలి కలు ఉన్న పాఠశాలలో రెండు చేతిపంపులు ఉండడంతో నీరు తాగేందుకు, చేతులు కడుక్కునేందుకు బాలికలు ఇబ్బంది పడుతున్నారని క్లబ్ సభ్యులు, పాఠశాల పిఈటి వెంకటేశ్వరరావు కోరడంతో వెంటనే నిధులు కేటాయించామన్నారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకటపూర్ణప్రసాద్ ప్రెసిడెంట్ నల్లూరి వెంకటేశ్వర రావు కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ ప్రధానోపాధ్యాయు రాలు ఎస్ శోభ దేవి దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు వెంకటరావు వల్లూరు నరసింహారావు గద్దె శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న మన్నెం రమేష్

రత్నసిద్ధి గణపతి అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శివాలయం వద్ద శ్రీరత్నసిద్ధి గణపతి మందిరంలో వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా ఐదో రోజైన ఆదివారం మందిరం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మందిరం వ్యవస్థాపక చైర్మన్ యడ్ల గురునాథం, దుర్గంబ దంపతులు, భక్త బృందం ప్రతినిధులు గూండా రామాంజనేయులు, కేశనం సుబ్బా రావు, ఆలేటి నాగలక్ష్మి, కుర్రివెంకటరెడ్డి, మహాదేవ రాజు, ఒంటెద్దు ఆంజనేయ ప్రసాద్, గాదె నాగేంద్ర, కాలంగి రామ్మోహనరావు, కుర్రా ఏడుకొండలు పాల్గొన్నారు.

మంగళగిరి బాపనయ్య నగర్లో వినాయక చవితిని పురస్కరించుకొని బాపనయ్య నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విఘ్నరాజా వినాయక స్వామి విగ్రహం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు వెయ్యిమంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిం చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట కరుణ కుమార్, తురక వీరశేఖర్, వేమూరు మైనర్‌బాబు, కట్టెపోగు ముత్తయ్య, కోలా శ్రీనివాసరావు, రజియా బేగం, భక్త బృందం, యూత్ ప్రతినిధులు అన్నపురెడ్డి రామకష్ణారెడ్డి, కాల్వాసాయి, నవీన్, సాయి తేజ, వజీర్‌బాషా పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పట్టణం నేతాజీనగర్‌లో ఇటీవల కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల నష్టపోయిన కుటుంబానికి మణికిషోర్ పొన్నూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రూ.13వేలును నగదు అందించారు. బాధితుడు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆదుకుంటున్న వాసవి క్లబ్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెసిడెంట్ వంశీకృష్ణ, సెక్రెటరీ పి.గణేష్, ట్రెజరీ పి.విజయ్ కుమార్, జెడ్పి సిల్వర్ కిషోర్, గోద్రెజ్ శివ, డిఒవి ఎన్ఎవిఎన్. రూపేష్ వివిఎస్.కస్తూరి , వెంకటేశ్వరావు, మాస్టర్ సుబ్రహ్మ ణ్యం, మాస్టర్ వివిఎస్.సాధు, పూర్ణ, ఆర్.మోహన్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు రోటరీ క్లబ్ సేవలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలు అందించటం సామాన్య విష యం కాదని గ్రేటనల్ టెస్ ఆసుపత్రి డైరెక్టర్ వంగర హేమ్ చంద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం వారు ఆదివారం ఆసుపత్రికి కుష్టు వ్యాధిగ్రస్తులకు అవసరమైన బెడ్లు, దుప్పట్లు, దిండ్లు వితరణగా అందించారు. ఆయన మాట్లా డుతూ ఆసుపత్రికి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి వైద్యసేవలతో పాటు శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు.రోటరీ క్లబ్ గవర్నర్ ఎస్వీ రాంప్రసాద్ మాట్లాడుతూసంస్థ డైరెక్టర్ తన తండ్రి ఆశయాల కోసం వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తు న్నారని హేమ్ చందను అభినందించారు. క్లబ్ సభ్యులు వెంపటి హరి ప్రసాద్ వంగర ఉదయార్క, టెక్నీషియన్ శివా పాల్గొన్నారు.

ఆంగ్ల మాధ్యమం విశ్వ విజేతలను చేస్తుంది

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న అశ్విని

మాతృభాషతో పాటు అంతర్జాతీయ సంబంధాలను, విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విశ్వవిజేతలుగా గుర్తింపు పొందాలంటే ఇంగ్లీష్ భాషపై చక్కటి అవగాహన, పట్టు సాధించాలని, అలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని 'మేక్ యువర్ బేబీ జీనియస్' సంస్థ డైరెక్టర్ ఎస్.అశ్విని అన్నారు. స్థానిక నగరంపాలెం, ప్రజ్ఞ మెడిటెక్నో పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులకు ఆంగ్లంలో చదవడం, రాయడంపై ఒక్కరోజు ఉన్నత స్థాయిలో ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ తమ సంస్థ 'భాస్కర్‌రాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్, తిరుపతి' ఆధ్వర్యంలో రెండు, మూడు తరగతులు చదివే విద్యార్థులు పదవ తరగతి పుస్తకాలను అలవోకగా చదివి ఆకళింపు చేసుకునేలా తీర్చిదిద్దు తున్నట్లు చెప్పారు. రీసెర్చ్ సెంటర్ వ్యవస్థాపకులు భాస్కర్ రాజు మాట్లాడుతూ అశ్విని చిన్నప్పటినుండే 21 భాషలలో అనర్గళంగా మాట్లాడటంతోపాటు ఎడమ కుడి చేతులతో ఒకేసారి రాయగలిగే నేర్పును సంపాదించిందన్నారు. సదస్సుకు పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్ అధ్యక్షత వహించగా, రాఘవయ్య మాస్టారు, పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణలో దంతాలు ముఖ్యపాత్ర

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ ప్రత్యూష

మన శరీరానికి మంచి పోషకాలు అందాలంటే మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, ఈ విషయంలో దంతాలు ప్రముఖపాత్ర వస్తాయని డెంటిస్ట్ డాక్టర్ కొండా ప్రత్యూష అన్నారు. అవగాహన ఆధ్వర్యంలో అరండలపేటలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం జరిగిన సభలో డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ దంతాలు ఆరోగ్యంగా, బలంగా ఉంటే అన్ని రకముల ఆహార పదార్థాలు బాగా నమిలి తినే అవకాశం ఉంటుందని, తద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చన్నారు. దంతాలు సక్రమంగా లేకుంటే సరిగా నమిలి తినలేమని దీంతో జీర్ణకోశ సమస్యలు తలెత్తుతాయన్నారు. అరుగుదల సరిగా అవ్వక రకరకాల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. పళ్ళు పుచ్చినా, వేరే ఏ కారణం చేతనైనా తీసివేయాల్సి వస్తే డెంటల్ ఇంప్లాంటేషన్ విధానం ద్వారా చికిత్స చేస్తామన్నారు. పూర్వం షుగర్ వ్యాధిగ్రస్తులకు, రక్తం పల్చబడే మందులు వాడేవారికి డెంటల్ ఇంప్లాంటేషన్ విధానంలో వైద్యం చేసేవారు కాదని ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధునాతన పద్ధతులలో అటువంటి వారికి కూడా ఈడెంటల్ ఇంప్లాంటేషన్ విధానంలో చికిత్స చేసే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు రెండు పర్యాయములు పళ్ళను శుభ్రం చేసుకోవాలని, ఏదైనా ఆహారం తిన్న వెంటనే పుక్కిలించి ఉయ్యాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుల వద్ద పళ్ళను క్లీనింగ్ చేయించుకోవాలన్నారు. జ్ఞానదంతం సాధారణంగా 40 సంవత్సరాలలోపు వారికి వస్తుందని అది వచ్చిన సందర్భాల్లో ఇబ్బందికరంగా ఏదైనా అనిపిస్తే తొలగించవచ్చన్నారు. దానివల్ల నష్టమేమీ ఉండదన్నారు. పళ్ళు పుచ్చిన సందర్భాలలో వెంటనే వైద్యుని సంప్రదించి ఆ పుచ్చుని తొలగింపచేసుకొని క్యాప్ అమర్చుకుంటే ఆసమస్య పక్క పళ్లకు రాకుండా ఉంటుందన్నారు. డాక్టర్ సలహా లేకుండా మౌత్ వాష్‌లు, మెడికేటెడ్ పేస్టులు వాడకూడదన్నారు. సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, రాడికల్ హ్యూమనిస్ట్ కే చంద్రశేఖర రావు, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మంగళగిరిలో ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి మంగళగిరి

మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కిరణ్

నారా లోకేష్ రాష్ట్రానికి విద్యాశాఖా మంత్రిగా, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న మంగళగిరిలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలు లేకపోవడం సిగ్గుచేటని ఎస్‌ఎఫ్‌ఐ గుంటూరు జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ విమర్శించారు. ఆదివారం మంగళగిరి ఎస్‌ఎఫ్‌ఐ (భారతవిద్యార్థిఫెడరేషన్) కార్యాలయంలో విస్తృత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంగళగిరిలోని సికె విద్యాసంస్థలు, విటిజెఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలలోని ఖాళీపోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలోని పేద విద్యార్థులు లక్షలు పోసి చదువుని కొనాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. విట్, ఎస్ఆర్ఎం, అమృత వంటి ప్రైవేటు యూనివర్సిటీలో రాజధాని ప్రాంత విద్యార్థులకు 20 శాతం సీట్లు ఉచితంగా కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ మంగళగిరి టౌన్ అధ్యక్ష,కార్యదర్శులుగా అబ్దుల్ గని, పఠాన్ మున్నా, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఇర్ఫాన్, సహాయ కార్యదర్శి ఎస్ కె సమీర్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బాలాజీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

జవాబుదారీతనం, పారదర్శకతను కోల్పోతున్న ఎన్నికల కమిషన్

డాక్టర్ సిహెచ్ దివాకర్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న దివాకర్‌బాబు

భారత ఎన్నికల సంఘం గత దశాబ్ద కాలంగా స్వయం ప్రతిపత్తిని కోల్పోతూ పారదర్శకంగా జవాబు దారీతనంతో వ్యవహరించట్లేదని ప్రముఖ న్యాయకోవిదులు, సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. దివాకర్‌బాబు అన్నారు. ఆదివారం రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగం - భారత ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తి అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి రాజ్యాంగ చర్చావేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ అధ్యక్షత వహించారు. దివాకర్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగంపై నమ్మకం, విశ్వాసం లేని వాళ్ళు నేడు పాలకులుగా కొనసాగుతూ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. భారత ఎన్నికల కమిషన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఆ స్థానంలో మరో కేంద్రమంత్రిని పెట్టడం ద్వారా ఎన్నికల కమిషన్ స్వతంత్రంను కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. బీహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా 65 లక్షల ఓట్లను తొలగించడం, ఆధార్ కార్డును పరిగణనలోకి తీసుకోకుండా జనన ధ్రువీకరణ లాంటి పత్రాలను కోరడం హాస్యాస్పదమన్నారు. అత్యధికులు బీహార్ నుండి వలస కార్మికులుగా పలు రాష్ట్రాలకు వలసలు పోతున్న స్థితిని ఎన్నికల కమిషన్ పరిగణలోకి తీసుకోకపోవడం విచారకరమన్నారు. 2014లో దాదాపు 72 శాతం మంది దేశవ్యాప్తంగా ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయని భావిస్తే, నేడు 64 శాతానికి తగ్గిందన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు 50 సంవత్సరాలు పైబడినవారిలో 90 శాతం మందికి లేవని, మరోవైపు 99 శాతం జనాభాకు ఆధార్ కార్డు అందుబాటులో ఉందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ వంద కోట్లకుపైగా ఓటర్లు ఉన్న భారతదేశంలో ఎన్నికల కమిషన్‌కు దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సొంత సిబ్బంది ఉండాలన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛంగా ఉంటే ప్రజాస్వామ్యం వికసిస్తుందన్నారు. 130వ రాజ్యాంగ సవరణ అమలులోకి రాకుండా ప్రతి ప్రజాస్వామ్యవాది ఉద్యమించాలన్నారు. గత పది సంవత్సరాలుగా 14 మంది ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులను అరెస్టు చేశారని, భాజాపాకు చెందిన ఏ ఒక్క మంత్రిని అరెస్టు చేయలేదన్నారు. నడింపల్లి గురుదత్ మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగం కలగకుండా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ కాగ్, యూపీఎస్‌ఎస్సి, ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలలో అధికార పార్టీల జోక్యం ఉండరాదన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి.సేవాకుమార్, ప్రోగ్రెసివ్ ఫోరమ్ అధ్యక్షులు పి.మల్లికార్జునరావు, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సిపిఎం నాయకులు నళినీ కాంత్, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయరెడ్డి తదితరులు ప్రసంగించారు.

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

వర్షాలు నేపథ్యంలో పారిశుధ్య పనులు ముమ్మరం

స్వామిత్వ పథకం ద్వారా గ్రామకంఠాల్లో వారికి పట్టాలు మంజూరు

విధుల్లో నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు

ప్రజాశక్తితో పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి ఎస్‌వి నాగేశ్వర నాయక్

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని జిల్లా పంచాయతీ అధికారి ఎస్.వి నాగేశ్వర నాయక్ తెలిపారు. వర్షాకాలం ప్రజారోగ్యానికి అత్యంత కీలకమైన సమయమని భావించి పారిశుధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, చెత్తను రోడ్లపై వేయవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆదివారం మినహా ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుండి ఏదో ఒక గ్రామంలో పర్యటిస్తున్నామన్నారు. గ్రామాలలో పారిశుధ్యం, మౌళిక సదుపాయాల కల్పన గురించి ఐవిఆర్‌ఎస్ ఫోన్ కాల్స్ 256 గ్రామాలలో 66 శాతం పూర్తి చేసుకుని రాష్ట్రంలో పల్నాడు జిల్లా 9వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ ఎటువంటి చర్యలు చేపట్టారు? పనులు ఎలా జరుగు తున్నాయి?

వర్షాకాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా తడి, పొడి చెత్త సేకరించి చెత్త సేకరణ కేంద్రానికి తరలించడం, మురుగు కాలువల్లో బ్లీచింగ్ చల్లించడం, దోమల నివారణకు ఫాగింగ్,వీధి దీపాలు ఏర్పాటు, తాగు నీటి పథకాల నిర్వహణ పనులు వంటి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నాము. 15వ ఆర్థిక సంఘం నిధులు, పన్నులతో కాలువల్లో పూడికతీత పనులు కొనసాగు తున్నాయి. గ్రామ ప్రజల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామ సచివాలయ ఉద్యో గులు పని తీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నాం.

జిల్లాలో ఎన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి? చెత్త సేకరణ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?

పల్నాడు జిల్లాలో 28 మండలాలలో 526 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. 425 చెత్త సేకరణ కేంద్రాలు ఉండగా అన్ని గ్రామాలలో చెత్త సేకరణ జరుగుతుంది. 180 కి పైగా చెత్త సేకరణ కేంద్రాలలో సమర్థవంతంగా చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి ఆయా గ్రామ పంచాయితీలకు అదనపు ఆదాయం సమకూరుస్తున్నాము. కొన్ని చోట్ల నిర్మించిన షెడ్లను విని యోగంలోకి తీసుకురాక పోవడంతో మరమ్మతులకు గురయ్యాయి. వాటికి మరమ్మతులు చేపట్టడం షెడ్లు నిర్మాణ ంలో లేని ప్రాంతాలలో స్థల సేకరణకు తహ శీల్దార్లు, ఎంపిడిఒల సమన్వయంతో చర్చించి ఏర్పాట్లు చేసుకునేలా దిశానిర్దేశం చేశాం.

ప్రభుత్వాలు మారిన ప్రతిసారి కార్యాలయాలకు రంగులు మార్చి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి?

2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేక నిధులను ఖర్చు చేసింది. 2024 లో కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామ స్థాయిలో అధికార పార్టీకి చెందిన వారు తమ సొంత నిధులతో రంగులు వేశారు. ఆయా రంగులు మార్పులకు సంబంధించి పంచాయతీ లపై ఎటువంటి భారం పడలేదు.

15వ ఆర్థిక సంఘం నిధులు ఎంత మంజూరు అయ్యాయి? ఎటువంటి అభివృద్ధి పనులు చేస్తున్నారు?

పల్నాడు జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 30.79 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో 30 శాతం నిధులు పారిశుధ్యం, తాగు నీటి సరఫరాకు ఖర్చు చేస్తున్నాం.

పల్నాడు జిల్లాలో గ్రీన్ అంబాసిడర్లు ఎంతమంది ఉన్నారు? వారికి సకాలంలో వేతనాలు రావడం లేదనే విమర్శలు ఉన్నాయి?

పల్నాడు జిల్లాలో మొత్తం 1236 మంది గ్రీన్ అంబాసిడర్లు ఉన్నారు. వీరికి సకాలంలో వేతనాలు చెల్లిస్తున్నాం. ఎక్కడైనా రాజకీయ జోక్యంతో వారిని తొలగించడం వేతనాలు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం తదితర కారణాలపై గ్రీవెన్స్ లో 400 లకు పైగా ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారణ జరిపి గ్రీన్ అంబాసిడర్లకు వేతన చెల్లిం పులు ప్రక్రియ పూర్తి చేశాం.

పంచాయతీ కార్యదర్శుల సిబ్బంది కొరత గురించి?

పల్నాడు జిల్లా వ్యాప్తంగా గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 లలో 48 పంచాయితీలలో కార్యదర్శిల కొరత ఉంది. సమీప పంచాయితీ కార్యదర్శిలు ఇంచార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

స్వర్ణ పంచాయితీ ఉద్దేశం, స్వామిత్వ పథకాలు వలన ఉపయోగం?

గ్రామీణ పాలనా వ్యవస్థలో పారదర్శకతను పెంచడానికి, పన్ను వసూళ్లను సులభతరం చేయడానికి గ్రామ పంచాయతీలలో నగదు రహిత పన్ను వసూళ్లే (డిజిటల్ లావాదేవీలు) స్వర్ణ పంచాయితీ ఉద్దేశ్యం. పల్నాడు జిల్లాలో గ్రామాలలో మొత్తం 3,90,803 నివాస గృహాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇంటి, నీటి పన్నుల చెల్లింపులు డిజిటల్ విధానంలో లేదా చెక్కు, లేదా డిడి రూపంలో మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. పంచాయతీల ఆర్థిక లావాదేవీలు, ఆస్తి, నీటి పన్ను వసూళ్లను పారదర్శకంగా నిర్వహించడానికి దోహదం చేస్తుంది. అదే విధంగా స్వామిత్వ పథకం ద్వారా జిల్లాలో 230 రెవెన్యూ గ్రామాల పరిధిలో 340 పంచాయతీల పరిధిలో గల గ్రామాలలో ఏళ్ళ తరబడి గ్రామ కంఠంలో నివాసం ఉంటున్న వారిని గుర్తించి ఆయా స్థలాలపై ఎవరికి అభ్యంతరాలు, ఎటువంటి వివాదాలు లేవని నిర్ధారణ అయితే వారికి ప్రాపర్టీ సర్టిఫికెట్ మంజూరు చేసి హక్కులు కల్పించడం స్వామిత్వ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. గ్రామాల అభివృద్ధికి అధికారులు చేస్తున్న కృషికి ప్రజల భాగస్వామ్యం, సహకారం అవసరం.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా